Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 159, పేజీలు - 08
గురువారం, ఆగష్టు 31, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# ఎన్నికల ముందు రైతు రుణ మాఫీ

# ఓట్లు రాల్చేనా.?

- రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనపై తీవ్ర వ్యతిరేఖత
- కేసీఆర్ చరిష్మ ఈ ఎన్నికల్లో గట్టెక్కించేనా
- పలు సర్వేల ప్రకారం రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి 38 శాతం, వ్యతిరేఖంగా 51 శాతం
- అసంతృప్తులను బుజగించడం, అభ్యర్థుల ప్రచారం కోసం కావలసినంత సమయమివ్వడం కేసీఆర్ ప్రస్తుత కీంకర్తవ్యం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరికొద్ది నెలల్లో మూడవసారి అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు పర్యాయాలలో బీఅర్ఎస్ అధికారాన్ని దక్కించుకోవడంతో రెండుసార్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా కొనసాగుతూ ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో మూడోసారి విజయం సాధించి

6లో

## మహిళల సంక్షేమంపై మాకు చిత్తశుద్ధి

- అందుకే సిలిండర్ రూ.200 తగ్గింపు

6లో



## దసరా రోజున టీడీపీ మేనిఫెస్టో

- మహిళలకే ప్రాధాన్యమిస్తామని చంద్రబాబు ప్రకటన



అమరావతి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను మహిళల సమక్షంలో విడుదల చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. టీడీపీ మహిళా నేతలు వంగలపూడి అనిత, పీతల సుజాత తదితరులు చంద్రబాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. మహిళా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు.

6లో

## ముంబయి వేదికగా ప్రతిపక్ష కూటమి సమావేశం

- హాజరుకానున్న 27 పార్టీలు



న్యూఢిల్లీ / ముంబై (ప్రశ్న న్యూస్) బీజేపీని గద్దె దించి, అధికారంలోకి రావడమే లక్ష్యంగా ఏకమైన ప్రతిపక్ష పార్టీలో ముంబయి వేదికగా నేడు మరోసారి సమావేశం కానున్నాయి. ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో ఇండియా కూటమి (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయన్స్) లోని 27 బీజేపీయేతర పార్టీలు జాతీయ స్థాయిలో సమావేశం కానున్నాయి. రెండ్రోజుల పాటు జరిగే సమావేశానికి కూటమి భాగస్వామి పార్టీలన్నీ హాజరు కానున్నాయి. ఈ సమావేశంలోనే కూటమి లోగోను కూడా ప్రకటించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో రాష్ట్రాల ఎన్నికల్లో సీట్ల పంపకంపై కూడా చర్చించే అవకాశం ఉంది. ఉమ్మడి కార్యక్రమాలను, దేశవ్యాప్తంగా చేయాల్సిన ఆందోళనలు, పోరాటాలపై ఉమ్మడి ప్రణాళికలను రూపొందించనున్నాయి.ప్రతిపక్ష కూటమికి నేతృత్వం వహించేందుకు కోఆర్డినేటర్ లేదా ఛైర్ పర్సన్ ఉండాలనే అంశంపై కూడా సభ్యులు చర్చించనున్నారు. రాబోయే కాలంలో నిరసనలు, ఆందోళనలు, ఉద్యమాల కార్యాచరణ, ప్రణాళికనే ప్రధాన అజెండాగా ఈ సమావేశం ఉంటుందని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నందున అభ్యర్థులను నిర్ణయించడానికి కూడా చర్చించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇండియా కూటమికి కన్వీనర్ ను కూడా నేడు నిర్ణయిస్తామని తెలిపారు. ఈ ప్రతిపక్ష కూటమి సమావేశం సజావుగ సాగేందుకు, సమావేశానికి సంబంధించిన వివిధ ఏర్పాట్లను నిర్వహించడానికి పలు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలలో మీడియా నిర్వహణ, సోషల్ మీడియా, వసతి, రవాణా ఏర్పాట్లు, భద్రత, ప్రముఖులను స్వాగతించడం వంటి పనులకు బాధ్యత వహిస్తాయి. ప్రతి కమిటీలో ప్రతి పార్టీ నుంచి ఇద్దరు నాయకులు ఉంటారు. మీడియా కవరేజీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ప్రచారం, ఇతర కమ్యూనికేషన్ ఛానళ్లను పర్యవేక్షించే బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంది. సమావేశం కోసం రవాణా నిర్వహణ బాధ్యతను ఎన్సీపీ నిర్వహిస్తోంది. ప్రతిపక్ష పార్టీల మూడో సమావేశానికి హోస్ట్‌గా, వకోలాలోని గ్రాండ్ హయత్ హోటల్ లో సమావేశానికి సంబంధించిన బస, విందు, ఇతర ఏర్పాట్లను శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) చూసుకుంటోంది. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు, నేతలు బస చేసేందుకు రెండ్రోజులుగా దాదాపు 150 గదులను బుక్ చేశారు. ఈ సమావేశానికి ఐదుగురు ముఖ్యమంత్రులతో

6లో

## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్, బీజేపీ నేతల చేరికల జోరు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీల్లోకి చేరికలు జోరందుకున్నాయి. తమకు నచ్చిన, తమ నాయకుడు మెచ్చిన పార్టీల్లో చేరుతూ రాజకీయాలను రంజుగా మారుస్తున్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలు పార్టీ నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చేతి గుర్తు తమ పార్టీ చిహ్నమని, చెప్పిన వాటిని చేసి చూపించడమే తమ నైజమని అన్నారు. కర్ణాటకలో గత ఎన్నికల్లో ఇచ్చిన ఐదు హామీల్లో 4 హామీలను 100 రోజుల్లోనే అమలు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గృహలక్ష్మి పథకం ప్రారంభించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తమకు కారు కూతలు రావని, జూటా మాటలు లేవన్నారు. తమ మాట శిలాశాసనమని, తమ బాట ప్రజా సంక్షేమమని రేవంత్ అన్నారు. కర్ణాటక తరహాలోనే తెలంగాణలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రకటించిన హామీల అమలును వివరిస్తూ సోషల్ మీడియా ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.

### కేసీఆర్, కేటీఆర్ కలల్లో బతుకుతున్నారు

గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో

6లో

## ప్రపంచవ్యాప్తంగా ఇండియాపై సదభిప్రాయం

- మోదీపై మాత్రం మిశ్రమ స్పందన

- భారత్‌పై అమెరికా థింక్ ట్యాంక్ ప్యూ రీసెర్చ్ సంస్థ సర్వే
- భారత్‌పై, మోదీ నాయకత్వంపై 23 దేశాల ప్రజల అభిప్రాయ సేకరణ
- సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మందిలో ఇండియాపై సానుకూల అభిప్రాయం
- మోదీ నాయకత్వంపై మాత్రం భిన్నాభిప్రాయం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వచ్చే నెల నుంచి దేశరాజధాని ఢిల్లీ వేదికగా జీ20 సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ప్రపంచ దేశాల్లో భారత్‌పైగల అభిప్రాయం తెలుసుకునేందుకు అమెరికా మేధోమధన సంస్థ ప్యూ రీసెర్చ్ సెంటర్ సర్వే నిర్వహించింది. మోదీ నాయకత్వంపై అభిప్రాయాన్ని కూడా అంచనా వేసేందుకు ప్రయత్నించింది. ఫిబ్రవరి నుంచి మే నెల మధ్య జరిగిన ఈ సర్వేలో పలు ఆసక్తికర అభిప్రాయాలు వెల్లడయ్యాయి. 23 దేశాల

6లో

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు

- అధికారులతో ఎన్నికల సంఘం సమావేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల కసరత్తు మొదలైంది. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగబోతుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లకు రెడీ అయ్యింది. శాసనసభ ఎన్నికల కోసం అధికారులు కసరత్తు వేగవంతం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్... అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డీజీపీతో ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. పోలింగ్ నిర్వహణ, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ ఏడాది ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వికాస్రాజ్ తెలిపారు. అధికార యంత్రాంగాన్ని అన్ని విధాలా సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారాయన. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో శిక్షణ పూర్తయిందని జిల్లాల్లోనూ సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు.
ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు కూడా జరుగుతున్నట్టు తెలుస్తోంది. వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఓటర్ల జాబితాపై దృష్టిపెట్టిన ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేసింది. దొంగఓట్ల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో 10 లక్షల బోగస్ ఓటర్లను తొలగించినట్లు సీఈవో వికాజ్‌రాజ్ తెలిపారు. ఇందులో సగానికిపైగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలో సవరణకు గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి 21 లక్షల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్. మార్పులు, చేర్పుల కోసం 9 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయన్నారు. అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు పది రోజుల ముందువరకు ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై సెప్టెంబరు 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని అక్టోబరు 4వ తేదీన తుది ఓటర్ల జాబితాప్రకటిస్తామన్నారు.
ఒకే వ్యక్తికి రెండు అంతకు మించి ఓట్లు ఉండడం, డూప్లికేట్ ఎంట్రీలు వంటి బోగస్ ఓట్లు తొలగించినట్లు తెలిపారు. అలాగే ఫాం-8 ద్వారా అడ్రస్ మార్చుకున్నప్పుడు పాత అడ్రెస్‌లో ఉన్న పేర్లను తొలగిస్తామన్నారు. అలాగే, ఓటరు నమోదు చేసిన

6లో

## తెలంగాణలో టీచర్ల బదిలీలకు లైన్ క్లియర్

- టీచర్ల బదిలీకి అనుమతించిన తెలంగాణ హైకోర్టు
- ఉపాధ్యాయ దంపతులకు అదనపు పాయింట్లు కేటాయించడాన్ని సమర్థించిన న్యాయస్థానం
- ఈ మేరకు గతంలో మధ్యంతర ఉత్తర్వులను సవరిస్తూ తీర్పు
- తుది తీర్పునకు లోబడి బదిలీలు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశం

6లో




## 50 వేల మెజారిటీకి తగ్గితే రాజకీయాల నుంచి తప్పుకుంటా

- ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తాను, తన భార్య పోటీలో ఉంటామని స్పష్టం
- పోటీ చేయొద్దంటే చేయనన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ ఆ దిశగా కసరత్తు వేగవంతం చేస్తోంది. ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను పరిశీలించే పనిలో నిమగ్నమైంది. అయితే ఇందులో ఒకే ఇంట్లో రెండు సీట్ల గురించి రచ్చ జరుగుతోంది. అది కూడా మాజీ టీపీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గురించే జరుగుతుండటం గమనార్హం. ఈ క్రమంలోనే ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను, తన భార్య ఇద్దరూ పోటీలో ఉండనున్నట్టు స్పష్టం చేశారు ఉత్తమ్. ఏఐసీసీ నిబంధనలు, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారంగానే సీట్లు

6లో

## బుద్ధి మార్చుకోని చైనా

- సరిహద్దుల విషయంలో చైనా వక్రబుద్ధి
- తప్పు ఒప్పుకోకుండా సమర్థించుకునే యత్నం
- అరుణాచల్, అక్సాయ్‌చిన్ కలుపుకుని మ్యాప్ విడుదల

6లో



## మళ్లీ ఢిల్లీకి షర్మిల

- కాంగ్రెస్ విలీనం ఫైనల్ అయ్యే ఛాన్స్.?



హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీని విలీనం చేయాలని నిర్ణయించుకున్న షర్మిల ఇప్పటికే పలుమార్లు ఆ పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపారు. ఇప్పుడు మరోసారి ఇదే అంశంపై చర్చలు జరిపేందుకు

6లో

## కొండాపూర్ లో ఐడియల్ కిచన్ ఏర్పాటు

**- ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియల్ కిచెన్ టిఫిన్ సెంటర్ ను మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి,నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం అనాధాశ్రమంలో అన్నదానం

**పాఠశాల విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పంపిణీ**





నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) తన తల్లి ధోనిపర్తి పండ్లూరమ్మ జ్ఞాపకార్థం ఆమె రెండవ వర్ధంతి సందర్భంగా కుమారుడు హోంగార్డు చంగయ్య కుటుంబ సభ్యులు బుధవారం నాయుడుపేట పట్టణంలోని చేయూత అనాథ ఆశ్రమంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండలంలోని పండ్లూరు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు చెంగయ్య భార్య సురేఖ, కుమార్తెలు శ్రీజ, శ్రీనిధి,కుమారుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటా

**బిఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎల్ఆర్**



కాప్రా (ప్రశ్నన్యూస్) వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి కష్ట,సుకాలలో పాలుపంచుకుంటానని బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ సభ్యులు బుధవారం లక్ష్మారెడ్డినీ తన కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి, బొకే అందజేసి,శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, త్వరలో లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలోని స్థానికులకు ఉచిత వైద్య ఆరోగ్య కార్డు 5 లక్షల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం, ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కాలనీ అధ్యక్షులు పరమేష్ చారి, ప్రధాన కార్యదర్శి జె సుధాకర్, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, కనకయ్య, శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# దామోదర్ రాజనర్సింహకు కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) రామాయంపేట కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహను కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం నాడు రామయంపేటలో ఘనంగా సన్మానించారు. పీసీసీ సభ్యులు సుప్రభాతారావు, మ్యాడం బాలకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య నేతలు తమ ప్రియతమ నాయకుడిని శాలువాలు పూలదండలతో సత్కరించారు. ఉన్నత రాజకీయ విలువలు కలిగిన దామోదర రాజనర్సింహను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపిక చేయడం హర్షణీయమని పీసీసీ నేతలు సుప్రభాత రావు, మ్యాడం బాలకృష్ణ వ్యాఖ్యానించారు.

దామోదర రాజనర్సింహ నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్, రామయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, హఫీజ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు ముడావత్ అశోక్ నాయక్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీలు గొండ స్వామి, ప్రసాద్ గౌడ్, సీనియర్ నాయకులు పంతులు బుమన్న, అక్బర్ భాయ్, డాకి స్వామి, నాగిరెడ్డి, అల్లాడి వెంకటేష్, సిద్దన్న, కడియాల మల్లేష్, పెండల రమేష్, మాదూర్ నవీన్, సల్మాన్, నవీన్ చౌదరి, నాగేందర్, చింటూ, సంపత్, నర్సింలు నాయక్, సుధాకర్, క్రిష్ణ, కిషన్, మధు తారక్, కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ వేడుకల్లో పారిశ్రామికవేత్త పోణకా శివకుమార్ రెడ్డి





**-స్వచ్ఛంద్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోణకా దేవసేనమ్మ**

నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) రాఖీ వేడుకల్లో పారిశ్రామికవేత్త పోణకా శివకుమార్ రెడ్డి స్వచ్చంద్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోణకా దేవసేనమ్మ రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో వారి నివాసంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా నేత పోణకా శివకుమార్ రెడ్డి , స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ లకు బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు బుధవారం వారికిరాఖీ కట్టారు.రక్షాబంధన్ విశిష్టతను వివరించారు.విశ్వ విద్యాలయం ప్రతినిధులతో పోణకా శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గం మహిళలకు అక్క చెల్లెమ్మలకు ప్రముఖ పారిశ్రామికవేత్త పోణకా శివకుమార్ రెడ్డి రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.మహిళా లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు అంటూ వారు చూపుతున్న ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుతుడినని అన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా వారి రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతుంది అని అన్నారు. గూడూరు నియోజకవర్గ మహిళలకు అక్క చెల్లెమ్మలకు ఒక అన్నగా, ఒక తమ్ముడిగా ఎప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు. స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్ పర్సన్ పోణకా దేవసేనమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ గూడూరు నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర మహిళలకు అండగా ఉన్నారని చెప్పారు. మహిళల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం గా రావాలని రాష్ట్రంలోని మహిళలంతా జగనన్నకు అండగా నిలవాలని రాష్ట్రం ఇంకా అభివృద్ధి పథంలో నడపాలని ఆమె తెలిపారు.అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ..రక్షాబంధన్ పవిత్రమైన పండుగ అని తెలిపారు.సోదర, సోదరీ అనుభూతిని తెలియచేస్తుందన్నారు.రాఖీ పండుగను పురస్కరించుకుని దేవసేనమ్మ, శివకుమార్ రెడ్డిలకు రాఖీలు కట్టామని, వారికి భగవంతుడి ఆశీస్సులు,రక్షణ ఉండాలని కోరుకుంటున్నట్లు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి ప్రతినిధులు బీకే వాణి, బీకే ఉష ,శైలజ, గురునాధం ,శ్రీనివాసులు, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కిండర్ క్లే స్కూల్ లో రక్ష బంధన్ వేడుకలు





**చైతన్య పురి పోలీసులకు రాఖీలు కట్టిన విద్యార్థులు**

ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) చైతన్య పురి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త పెట్ కిండర్ క్లే స్కూల్ లో బుధవారం రోజున రక్ష బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. రక్ష బంధన్ వేడుకలకు చైతన్య పురి పోలీస్ స్టేషన్ సిబ్బందిని స్కూల్ యాజమాన్యం ఆహ్వానించారు.. స్టేషన్ సిబ్బందికి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, రాఖీలు కట్టి, తిలకం పెట్టి, హారతి ఇచ్చారు .. అనంతరం స్టేషన్ సిబ్బంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వీట్ బాక్స్ లు.. ఇచ్చారు.. ఈ సంద్భంగా స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ.. రక్ష బంధన్ ప్రత్యేకత..తో బొట్టువులు రక్షణ గా జరుపుకునే వేడుక..రక్ష బంధన్.. ప్రతి విద్యార్థి, తోటి విద్యార్థినిలకు రక్షణగా ఉండాలని అన్నారు.. రక్ష బంధన్ వేడుకల్లో చైతన్యపురి ఇన్స్పెక్టర్ నాగార్జున, సబ్ ఇన్స్పెక్టర్స్, స్టేషన్ సిబ్బంది, ఇతర పోలీస్ స్టేషన్ సిబ్బంది.. స్కూల్ కరస్పాండెంట్స్ సునీల్ మొర, రజిత మొర, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**- బిఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు సింధం శ్రీకాంత్**

**-హైదర్ నగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అడుగులు.**

**-ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి నిధుల కేటాయింపు.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల ఆధారాభిమానాలు చురగొంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పడతారని బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు సిందం శ్రీకాంత్ అన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ ఓల్డ్ విలేజ్ లో గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ నెరవేర్చాలని కోరుతూ బుధవారం శ్రీకాంత్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రం అందజేశారు.హైదర్ నగర్ లో స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. అందులో ముఖ్యంగా ముంబై జాతీయ రహదారిపై బస్టాప్ లో ట్రాఫిక్ సిగ్నల్, ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి పాదచారుల సమస్యలను పరిష్కరించాలన్నారు.అలాగే హైదర్ నగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో చేరుకున్న విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఎమ్మెల్యే గాంధీ సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ.. ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నెరవేరుస్తామని అందులో భాగంగా హైదర్ నగర్ బస్ స్టాప్ వద్ద నిర్మించ తలపెట్టిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4. 95కోట్లు, శిథిలావస్థలో చేరుకున్న ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ. 1.5 కోట్లు కేటాయించిన విషయాన్ని తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జి.నర్సింగరావు, రాము, పి.విష్ణు, సాద.రమేష్, ఎండి షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో పోటీని తట్టుకొని నిలబడాలి

**-నల్లగండ్లలో 3ఎం కార్ కేర్ ఏర్పాటు.**

**-కార్ కేర్ ను ప్రారంభించిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కస్టమర్ల అభిరుచి తగ్గట్టుగా వ్యాపారం నిర్వహిస్తే తప్పకుండా ఆదరిస్తారని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన 3ఎం కార్ కేర్ ను బుధవారం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కార్ కేర్ ను ఏర్పాటుచేసి స్థానికులకు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. మార్కెట్ లో ఉన్న పోటీని తట్టుకుని మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు.కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించి, వారి మన్ననలు పొందాలన్నారు.సొంతంగా వ్యాపారం చేయడం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించడం మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో,యువత స్వయం ఉపాధి పొందే మార్గాలను అన్వేషిస్తున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు శేఖర్,ప్రకాష్, రంగస్వామి, కృష్ణ,నర్సింగ్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై చర్యలు తీసుకోండి

**- శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌందర్య రాజన్.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ నాయకులు కనిపిస్తే కాల్చిపారేస్తానని బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎమ్మెల్యే మరి జనార్దన్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ భగ్గుమంది.మర్రి జనార్దన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సౌందర్య రాజన్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బెంబేలెత్తిపోయి అధికార పార్టీ శాసనసభ్యులు పదవిలో ఉన్నామని మరిచిపోయి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెలకపల్లి మండలంలో ఇటీవల ప్రచార సభలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను రాష్ట్ర ఎన్నికల సంఘం సుమోటాగా తీసుకొని ఆయనపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేసిన ఆయనపై తక్షణమే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రధాన ప్రతిపక్షం గల జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ను విమర్శించే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని వారు విమర్శించారు.శాంతిభద్రతకు విఘాతం కలిగించేలా మాట్లాడిన ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గేష్,శామ్యూల్ కార్తీక్, దొంతు శివ,దుర్గా దాస్,సూర్య అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం ఖాయం

**- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ.**

**- బిజెపి,కాంగ్రెస్ నుండి వందమంది కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరిక.**

**- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే గాంధీ.**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు రామచందర్ ఆధ్వర్యంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీల నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యువత బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు.

తెలంగాణలోని ప్రతి ఒక్క గడపకు ముఖ్యమంత్రి చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత ఇటువైపు చూస్తుందని ఆయన అన్నారు. బంగారు తెలంగాణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ పెట్ డివిజన్ గౌరవాధ్యక్షుడు వాలా హరీష్ రావు, నాయకులు నాయినేని చంద్రకాంతరావు, ప్రసాద్,కాశీనాథ్ యాదవ్, శ్రీనివాస్,కోనేరు ప్రసాద్,వెంకట నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# చంద్రుడిపై భారీగా హీలియం నిల్వలు

చంద్రయాన్ 3 మిషన్ ద్వారా భారతదేశం సరికొత్త సువర్ణ అధ్యాయం లిఖించబోతోంది. చంద్రుడు పై అడుగుపెట్టిన అనంతరం ఇస్రోబ్యోమనవక అందించే వివరాలు ఎంతో విలువైనవని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాదు ముఖ్యంగా భవిష్యత్తు ఇంధన అవసరాలకు ఉపయోగపడే హీలియం 3 వంటి వనరులు చంద్రుడు పై పుష్కలంగా ఉండే అవకాశం ఉందని తద్వారా. మన దేశం ఇంధన రంగంలో అగ్రగామిగా ఎదిగే అవకాశం సైతం ఉందని డి ఆర్ డి ఓ కు చెందిన మాజీ చీఫ్ కంట్రోలర్ ఆర్అండ్ డీ, ఏఎస్ పిళ్లై అభిప్రాయపడ్డారు.భూమి అయస్కాంత క్షేత్రం ద్వారా రక్షింపబడుతున్నట్లుగా, చంద్రుడికి హీలియం రక్షణగా ఉంది. సూర్యుడి నుంచి వెలువడే గాలుల ద్వార హీలియం ఐసోటోపులు చంద్రుడిపై అపారంగా ఉన్నాయి. దీనిని అణురియాక్టర్లలో వాడటం ద్వారా రేడియో ధార్మికతను నిరోధించవచ్చు. భూమిపై హీలియం చాలా తక్కువగా ఉంటుంది. చంద్రయాన్-3ని శాస్త్రవేత్తలు పంపడానికి ముఖ్య కారణం ఇదే. హీలియాన్ని మైనింగ్ చేయడం ద్వారా అత్యధిక లాభాలను ఆర్జించవచ్చు. చంద్రుడిపై కొన్ని మీటర్ల లోతువరకు దాదాపు 25 మెట్రిక్ టన్నుల హీలియం ఐసోటోపులు 1.1 మిలియన్ మెట్రిక్ టన్నుల హీలియం-3 ఉన్నాయని, స్పేస్ ఎక్స్ స్టార్ షిప్ ద్వారా కార్గోలో దానిని భూమిపైకి తీసుకురావచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. తద్వారా ఎనర్జీ సంక్షోభాన్ని, పర్యావరణ పరిరక్షణను ఎదుర్కోవచ్చని అంచనా. 100 కేజీల హీలియం 140 మిలియన్ డాలర్ల ఖరీదు చేస్తుంది. దీనితో 1000 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేయవచ్చు. హీలియం-3 గ్యాస్ ను నూక్లియర్ ఫ్యూషన్ ( రెండు అణువులను కలిపే ప్రక్రియ)ప్లాంట్లలో ఉపయోగించుకోవచ్చు. విషపూరితం కాని, రంగు, రుచి, వాసనలేని, దేనితోనూ సంయోగం చెందనిది హీలియం గ్యాస్ . చంద్రుడిపై చంద్రయాన్ -3 కీలక విషయాలు బయటపెట్టింది. రోవర్ లోని లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్ డౌన్ స్పెక్ట్రోస్కోప్ (ఎల్ ఐబీఎస్) చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద సల్ఫర్ ఉనికిని తొలిసారి గుర్తించింది. అల్యూమినియం, కాల్షియం, ఐరన్, క్రోమియం, టైటానియం, మాంగనీస్, సిలికాన్, తోపాటు, ఆక్సిజన్ ను కనుగొన్నామని, హైడ్రోజన్ కోసం పరిశోధన జరుగుతోందని కనుగొన్నట్లు ఇస్రో ప్రకటించింది. చంద్రయాన్ విజయం భారతదేశ రోదసి చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించే అవకాశం ఉందని పేర్కొన్నారు అలాగే చంద్రయాన్ 3 మిషన్ ద్వారా భారతదేశం అమెరికా రష్యా చైనా సరసన చేరుతుందని పేర్కొన్నారు ఇప్పటివరకు కేవలం మూడు దేశాలు మాత్రమే చంద్రుడు పై తమ ప్రయోగాలను విజయవంతంగా సఫలీకృతం చేసుకున్నాయి. అయితే ఈ సందర్భంగా పిళ్లై కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు అందులో ప్రధానమైనది భవిష్యత్తు ఇంధన అవసరాలకు ఉపయోగపడే హీలియం 3 గురించి ఆయన ప్రధానంగా పేర్కొన్నారు. హీలియం 3 అనేది నాన్ రేడియో యాక్టివ్ ఐసోటోప్, ఇది ఒక జడ వాయువు ఇందులో ఒక న్యూట్రాన్ రెండు ప్రోటాన్లు ఒక న్యూక్లియస్ ఉంటాయి. భూమ్మీద ఇలాంటి మూలకం కనుగొనడం చాలా కష్టం. కానీ కొద్ది మొత్తంలో సహజవాయువులో హీలియం 3 ట్రేసెస్ రూపంలో దొరుకుతుంది కానీ పెద్ద మొత్తంలో లభించదు. అదే చంద్రుడిపై అయితే హీలియం 3 పెద్ద మొత్తంలో లభించే అవకాశం ఉందని ఆయన పేర్కొంటున్నారు.

అణు ఇంధనాన్ని నియంత్రించే ఈ ఐసోటోప్ వల్ల భవిష్యత్తులో అను విద్యుత్ ఉత్పత్తికి చాలా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొంటున్నారు. చంద్రుడి ఉపరితలంపై హీలియం 3 పుష్కలంగా లభించే అవకాశం ఉందని ఇందుకు కారణం చెబుతూ చంద్రుడి ఉపరితలంపై వాతావరణం లేకపోవడంతో సూర్యకాంతి నేరుగా చంద్రుని తాకుతుందని అందుకే అక్కడ హీలియం 3 విడుదలయ్యే అవకాశం ఉందని ఆయన పేర్కొంటున్నారు. చంద్రయాన్ మిషన్లో ఇది ఒక ప్రధాన భాగం అని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ హీలియం - 3 మూలకం పెద్ద మొత్తంలో లభిస్తే అది భారత్ ఇంధన అవసరాలను తీర్చడంలో చాలా ఉపయోగపడుతుందని పిల్లని పేర్కొన్నారు. మార్కెట్ లోకి చంద్రయాన్ రాఖీలు ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ -3 విజయవంతం కావడంతో రాఖీలు కూడా చంద్రయాన్ -3 వచ్చాయి. ల్యాండర్, రోవర్ ఆకారాల్లో రాఖీలు అందుబాటులో ఉన్నాయి.

# అన్నా చెల్లెల్ల ప్రేమానుబంధాలకు ప్రతీక రాఖీపండగ

## రాఖీ పండగ శుభాకాంక్షలతో



అన్నా చెల్లెల్లు అక్కా తమ్ముళ్ళ పేమానుబంధాలకు ప్రతీక రక్షాబంధన్. ఈ పండగ వెనక అనేక కథలు మన ఇతిహాసాలు, పురాణాలలో వివరించబడి ఉన్నాయి. ఋతువులను అనుసరించి ప్రతీ పనిని ప్రారంభించే మన పూర్వీకులు విద్యను ప్రారంభించేందుకు ఒక కాలాన్ని నిర్ణయించు కున్నారు. అదే శ్రావణ పూర్ణిమ. ఈ రోజున ద్విజులు అధ్యాయోప కర్మలు చేస్తుండేవారు. అదే నేటికి ఉపాకర్మగా మారింది. అధ్యాయోపకర్మ అంటే వేదాధ్యయన ప్రారంభం అని అర్థం. ఇది ద్విజులందరికీ ఉన్నప్పటికీ నేటికాలంలో బ్రాహ్మణులే ఎక్కువగా పాటిస్తున్నారు. ఈ రోజున పాత యజ్ఞోపవీతాన్ని తీసేసి కొత్తదాన్ని ధరిస్తారు. ఉపనిషత్తుల ఆద్యంత వాక్యాలను పఠించి ఇంట్లో హోమాలు చేస్తారు. మరునాడు ఉపాకర్మకు అనుబంధంగా 1008 మార్లు గాయత్రీమంత్ర జపం చేస్తారు. సామవేదులు విఘ్నేశ్వర చతుర్థి నాడు ఆయనను విద్యాధిదేవతగా భావించడం వల్ల ఉపాకర్మ జరుపుకుంటారు. ఇవి నేటికి లాంఛనప్రాయంగా మిగిలిపోయాయి. పూర్వం వేద కర్మలను ఆచరించేటప్పుడు తప్ప మిగతా సమయాల్లో యజ్ఞోపవీతాలను నిరంతరం ధరించేవారు కాదు. కనుక వేదాధ్యయన ప్రారంభానికి దీక్ష పూనినప్పుడు కొత్త యజ్ఞోపవీతాలను ధరించడం ఆచారమైంది.

### రక్షా బంధనం అంటే

ఆ తర్వాత ఇదే కంకణ సూత్ర ధారణంగా మారి మిగతా కులాలవారిలో రక్షాబంధన కర్మగా ఏర్పడి ఉంటుంది. రక్షాబంధనాన్ని ఇదే రోజున చేసుకోవడం వల్ల ఈ శ్రావణ పూర్ణిమకు రక్షాపూర్ణిమ, రాఖీ పూర్ణిమ అనే పేర్లు వచ్చాయి. అసలు ఈ రక్షాబంధనం అంటే ఏమిటో తెలపాలని ధర్మరాజు శ్రీ కృష్ణపరమాత్మను అడిగాడట. అప్పుడు కృష్ణుడు, పూర్వం దేవాసురయుద్ధం ఘోరంగా జరిగినప్పుడు, ఇంద్రుడు పరాజితుడై సహచరులతో అమరావతిలో తలదాచుకున్నాడు. దానితో దానవరాజు త్రిలోకాలను తన అధీనంలోకి తెచ్చుకోగా దేవపూజలు మూలన పడ్డాయి. పూజలు లేక పోవడంతో సురపతి బలము సన్నగిల్లింది. అప్పుడు అమరావతి లోని ఇంద్రుని మీదకు మళ్ళీ రాక్షసులు దండెత్తి వచ్చారు. దేవ గురువైన బృహస్పతి వద్దకు శచీపతి సలహా కోసం పోగా ఆయన యుద్ధం చేయమన్నాడు. ఇంతలో ఇంద్రాణి తన భర్త అయిన సురేంద్రునికి రక్షకట్టి విజేతవు కమ్మని పంపించింది. ఆ విధంగానే శక్రుడు దానవులను గెలిచి తిరిగి స్వర్గంలోకి ప్రవేశించాడు. ఆ రక్ష ప్రభావం ఏడాది పాటు ఉంటుందని, ఆపైన అతన్ని తాము గెలవ వచ్చని శుక్రాచార్యుడు దుఃఖభీతులై ఉన్న దానవులను ఓదార్చాడు. ఈ కథ విన్న యుధిష్టిరుడు ఆ రక్షను ఎలా కట్టుకోవాలని అడిగాడు. దానికి శ్రీకృష్ణుడు దర్మరాజుకు రక్షాబందన్ కట్టుకునే వృత్తంతాన్ని వివరిస్తు శ్రావణ పూర్ణిమనాడు ఉదయం ఉపాకర్మ, తర్పణాదులను నిర్వహించి మధ్యాహ్నం రక్ష ఉన్న పొట్లాన్ని పట్టు వస్త్రంలో కానీ, ఇతర వస్త్రాలతో కానీ సిద్ధం చేయాలి. ఇంటి మధ్య అలంకరించి పీఠం మీద రక్షను పెట్టి పూజించి పురోహితునితో కట్టించుకోవాలి. ఓ రక్షా బంధనమా నీవు మహాబలి అయిన దానవేంద్రుణ్ణి కట్టేశావు. కనుక నిన్ను నేను నా రక్ష కోసం కట్టుకుంటున్నాను అని చెప్పుకుంటు కట్టించుకోవాలి. దీన్ని అందరు కట్టుకోవచ్చు. ఇట్లా రక్షను కట్టించుకునే వారు ఏడాది వరకు సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపాడు

### నారికేళ పూర్ణిమ

మహారాష్ట్ర కర్ణాటక ప్రాంతాల్లో సముద్ర తీరవాసులు, శ్రావణ పూర్ణిమను విశేషంగా జరుపుకుంటారు. సముద్రాన్ని పూజించి కొబ్బరి కాయలను సమర్పిస్తారు. ఈ ప్రాంతాల్లోని వారు ఈ పండుగను నారికేళ పూర్ణిమ, నార్లీ పూర్ణిమ అని వ్యవహరిస్తారు.

### రాఖీ పూర్ణిమ : పురాణ కథలు

రాఖీ పూర్ణిమ వెనక అనేక పురాణ కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇప్పుడు రాఖీని అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ళు కట్టుకుంటున్నారు. కానీ మొదట ఈ రాఖీని ఓ భార్య భర్తకు కట్టిందని, ఓ దేవత రాక్షస రాజుకు కట్టిందని, ఓ రాణి తమ శత్రురాజుకు పంపిందని మన ఇతిహాసాలు తెలుపుచున్నాయి.వృత్తాసురుడనే రాక్షసునితో యుద్ధం చేస్తున్నప్పుడు ఇంద్రుడు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. అప్పుడు అతనికి విజయం కలగాలని కోరుతు ఇంద్రుని భార్య ఇంద్రాణి ఓ పవిత్రమైన దారాన్ని మంత్రించి అతని కుడిచేతి మణికట్టుకు కట్టింది. అలా రాఖీ పుట్టిందని చెపుతారు. అలాగే ఓసారి రాక్షస రాజైన బలిచక్రవర్తి భూమిని ఆక్రమిస్తాడు. దానవుల నుంచి మనుషులను కాపాడడానికి విష్ణుమూర్తి వైకుంతాన్ని, లక్ష్మీదేవిని వదిలి భూమి మీదకు వస్తాడు. అప్పుడు లక్ష్మీదేవి ఒక బ్రాహ్మణ యువతి రూపంలో రాక్షస రాజైన బలి చక్రవర్తి దగ్గరకు వెళుతుంది. శ్రావణ పౌర్ణమి రోజు బలి చక్రవర్తి చేతికి పవిత్ర దారాన్ని కట్టి తానెవరో చెబుతుంది. తన భర్తను ఎలాగైనా తిరిగి వైకుంఠం పంపించాలని కోరుతుంది. అప్పుడు బలి ఆమె కోసం తన రాజ్యాన్ని వదిలి మనుష్యులకు విముక్తి ఎకలిగిస్తాడు. విష్ణుమూర్తిని వైకుంతానికి వెళ్ళమని కోరతాడు. మరో కథలో శ్రీ కృష్ణుని చేతికి గాయమైతే ద్రౌపది తన చీరను చించి ఆ చేతి నుంచి రక్తము కారకుండా కట్టు కట్టగా ఆమెకు తన మీద గల ఆ సోదర ప్రేమకు శ్రీ కృష్ణుడు కష్టకాలంలో ఆదుకుని, రక్షగా ఉంటానని మాట ఇచ్చాడు. శ్రీ కృష్ణుడు దాన్ని రక్షా బంధనముగా భావించాడని మన ఇతిహాసాల వల్ల తెలుస్తుంది.

సంతోజు రవికుమార్
భడంగ్ పేట్

# మలబద్ధకం తొలగించుకోండి

మలబద్ధకం చాలా ఇబ్బంది కలిగించే సమస్య. పైగా ఇటీవలి కరోనా కాలంలో చాలామంది 'వర్క్ ఫ్రమ్ హోమ్' ప్రాతిపదికన పనిచేస్తున్నందున ఈ కేసుల సంఖ్య పెరిగే అవకాశాలూ ఎక్కువ. గతంలో ఆఫీసు వరకు ప్రయాణం చేసేందుకు అవసరమైన కదలికలు కూడా ఇటీవల లేకపోవడంతో ఈ సమస్య మరింతగా కనిపిస్తున్నట్లు ఇటీవల హాస్పిటల్స్‌కు వచ్చే కేసుల సంఖ్యను బట్టి తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మలబద్ధకం సమస్యకు కారణాలూ, నివారణ సూచనలను తెలుసుకుందాం.పిల్లల్లోనైనా, పెద్దల్లోనైనా విరేచనం సాఫీగా కాకపోవడమో లేదా ముక్కి ముక్కి అతి కష్టమ్మీద వెళ్లాల్సిరావడమో జరుగుతుంటే అది మలబద్ధకంగా పరిగణించవచ్చు. కొంతవుంది తమకు రోజూ విరేచనం కావడం లేదు కాబట్టి ఈ సమస్య ఉందని అనుకుంటారు. అయితే విసర్జన ప్రక్రియ అందరిలోనూ ఒకేలా ఉండదు. అందరిలోనూ తప్పనిసరిగా రోజూ విరేచనం అయి తీరాలన్న నియమం లేదు. కనీసం వారంలో మూడుసార్లు మలవిసర్జన చేయడంలో సమస్య ఎదురుకావడంతో పాటు ఆ ప్రక్రియ చాలా కష్టంగా జరుగుతుంటే దాన్ని మలబద్ధకం అనుకోవచ్చు. చాలా సందర్భాల్లో ఇది అంత తీవ్రమైన సమస్య కాదు. అయితే సమస్య తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే తప్పక డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

**నివారణ ఇలా...**

కొన్ని జీవనశైలి మార్పులతో మలబద్ధకాన్ని సమర్థంగా నివారించు కోవచ్చు. అందుకు ఉపయోగపడే కొన్ని సూచనలివి... జామ పండ ఎను గింజలతోనే తినేయండి. ఆ గింజలు మోషన్ ఫ్రీగా అయ్యేలా సహా యపడతాయి. ప్రతిరోజూ వెజిటబుల్ సలాడ్స్ (క్యారట్, బీట్‌రూట్, టొమాటో, కీర దోసకాయ, ఉల్లిని ముక్కలుగా చేసి పచ్చిగా) తినండి. మీరు తీసుకునే ఆహారంలో తాజా పండ్లు (జావు, ఆరెంజ్, బొప్పాయి. ఆపిల్ వంటివి) ఎక్కువగా తీసుకోండి. నీటిపాళ్లు ఎక్కువగా ఉంటే పండ్లు తినండి. మొలకెత్తిన గింజలు (స్ప్రౌట్స్) ఎక్కువగా తీసుకుంటే మలబద్ధ కం తగ్గుతుంది. పొట్టుతో ఉన్న ధాన్యాలు (జొన్న, రాగి), పొట్టుతో ఉండే గోధువులు, వ్నుడిబియ్యం, పొట్టుతోనే ఉండే పప్పుధాన్యాలు వంటివి తీసుకోవడం వల్ల కూడా మలబద్ధకాన్ని నివారించవచ్చు. చివరగా.. రోజూ క్రవుం తప్పకుండా వ్యాయామం చేయండి. అయితే సమస్య తీవ్రంగా ఉన్నవారు మాత్రం డాక్టర్‌ను కలిసి దానికి కారణాలు కనుగొని, దానికి అనుగుణంగా తగిన మందులు వాడాల్సి ఉంటుంది.

**మలబద్ధకానికి కారణాలు...** ఆహారపరమైనవి: మనం తీసుకునే ఆహారంలో తగినన్ని పీచుపదార్థాలు లేకపోవడంతో పాటు... ఎక్కువ కొవ్వు పదార్థాలు ఉండే ఆహారం (అంటే... వెన్న, నెయ్యి, మాంసం అందునా రెడ్‌మీట్ వంటివి) ఎక్కువగా తీసుకోవడం. ద్రవాహారం తక్కువగా తీసుకోవడం వల్ల: మనం తీసుకునే పదార్థాలలో నీళ్లు, పళ్లరసాలు వంటి ద్రవాహారం తక్కువగా ఉండటం. ద్రవాహారం ఎక్కువగా ఉంటే అది పేగుల కదలికలను ప్రేరేపించి విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. సాధారణానికి భిన్నమైన పరిస్థితుల్లో : కొందరు మహిళలకు గర్భధారణ సమయంలో హార్మోన్ల ప్రభావంతో మలబద్ధకం రావచ్చు. మరికొందరిలో ప్రయాణ సమయంలో తమ ఆహారపు అలవాట్లు మారినందువల్ల కూడ ఈ సమస్య రావచ్చు. ఇరిటబుల్ బవెల్ సింర్డోమ్ (ఐబీఎస్): ఈ సమస్య ఉన్నవారిలో పేగుల కదలికలు ప్రభావితమై మలబద్ధకం ఉండవచ్చు.



అయితే ఇది ఏరకంగానూ ప్రమాదకరమైన పరిస్థితి కాదు. కాబట్టి ఆందోళన అక్కర్లేదు. మరికొన్ని రుగ్మతల్లోనూ : సాధారణంగా నరాలకు సంబంధించిన వ్యాధులు, ఎండోక్రైన్ రుగ్మతలు వంటివి వచ్చినప్పుడు కూడా మలబద్ధకం రావచ్చు. మందులు: కొన్ని రకాల నొప్పి నివారణ మందులు, యాంటాసిడ్స్, యాంటీ డిప్రెసెంట్స్, ఐరన్ సప్లిమెంట్స్, మూర్ఛవ్యాధికోసం తీసుకునే యాంటీ ఎపిలెప్టిక్ డ్రగ్స్ తీసుకునేవాళ్లలో పేగుల కదలికలు బాగా మందగించి మలబద్ధకం రావచ్చు. వ్యాయావుం లేకపోవడం: దేహానికి కదలికలు తగినంతగా లేకపోవడం లేదా వ్యాయామం చేయకపోవడం వల్ల పేగుల కదలికలు మందకొడిగా ఉంటాయి. దాంతో ఎక్కువసేపు పడకపైనే ఉండేవారికి లేదా కూర్చునే ఉండేవారికి మలబద్ధకం వచ్చే అవకాశాలెక్కువ.

**కరోనా కత్తికి డెంగీ డాలు!** అంతా మన మంచికే' అన్నది మనందరికీ తెలిసిన ఓ తెలుగు సామెత. 'ఎవరికైనా డెంగీ వచ్చిందనుకోండి. అది మంచికెలా అవుతుం'దంటూ గతంలో ఎవరైనా వాదిస్తే... గద్దిస్తే అప్పట్లో మనం చెప్పగలిగేదేమీ ఉండేది కాదు. కానీ ఇప్పుడా సామెతకు సైతం తార్కాణాలున్నాయి! అందునా కరోనా... డెంగీల ఉదాహరణలతో!! ఇదే విషయాన్ని డ్యూక్ యూనివర్సిటీకి చెందిన ఓ ప్రొఫెసర్ గట్టిగా చెబుతున్నారు. పెద్దలు చెప్పే సామెతల్లో చాలా సందర్భాల్లో విశ్వజనీన వాస్తవాలు ఉంటాయని ఆ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మైగుల్ నికోలెలిస్ మాటల ఆధారంగా మరోమారు నిర్ద్వంద్వంగా రుజువైంది. బ్రెజిల్‌లో నిర్వహించిన అధ్యయనాల ఫలితంగా ఆయన చెబుతున్న వాస్తవం ఏమిటంటే... గతంలో ఓసారి డెంగీ వ్యాధి వచ్చి తగ్గిన వారిలో కరోనా వైరస్ పట్ల వ్యాధి నిరోధకత ఉంటుందట.చాలావరకు లేకపోయినా ఎంతో కొంత మాత్రం తప్పనిసరిగా ఉంటుందంటున్నారు

ప్రొఫెసర్ నికోలెలిస్. ఆయన పరిశీలన ప్రకారం... గతంలో డెంగీ వచ్చిన వారి శరీరాల్లో వృద్ధిచెందిన యాంటీబాడీస్ కారణంగా ఈసారి కరోనా సోకినప్పుడు వ్యాధి తీవ్రత పెద్దగా లేదనీ, చాలా మరణాలు కూడా నివారితమయ్యాయని కూడా ఖండితంగా చెబుతున్నారాయన. డెంగీ విస్తృతంగా వచ్చిన ప్రదేశాల్లో కరోనా తీవ్రత తక్కువగా ఉండటాన్ని కూడా ఆయన గుర్తించారు. డెంగీ కలగజేసే ఫ్లావీ వైరస్‌కీ... కరోనా వైరస్‌కూ కొంత సారూప్యం ఉండటం వల్ల ఇలా జరుగుతోందని ఆయన వివరించారు. గతంలో డెంగీ వచ్చి తగ్గినవారికి ఇది కొంతమేర శుభవార్తే కదా!

# సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

**ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యులరేషన్ చేయాలి**

**సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్**

**విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగులకు**

**ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి**



జగిత్యాల్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలు అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ రంగానికి చెందిన అన్ని వర్గాల వారు తమ కనీస హక్కుల కోసం పోరాడవలసిన పరిస్థితి నెలకొంది, ఈ సమగ్ర శిక్ష అభియాన్ కి సంబంధించినటువంటి సాలరీస్ అనేవి కేంద్ర ప్రభుత్వం నుండి 60% వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాచింగ్ గ్రాంట్ కింద 40% వస్తాయి, కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాచింగ్ గ్రాంట్ రావడం లేదు,అదేవిధంగా చూసినట్లయితే వివిధ రాష్ట్రాలలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ అయ్యారు మరియు కనీస పే స్కేల్ వారికి అందుతుంది కానీ మన రాష్ట్రంలో మాత్రం అది ఇంతవరకు అమలు కాలేదు, ఒక మహిళ విద్యాశాఖ మంత్రిగా ఉన్న విద్యాశాఖలో ఉన్నటువంటి సమస్యలు అర్థం కావడం లేదా సమగ్ర శిక్ష అభియాన్ మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించవలసిన బాధ్యత మీకు లేదా అని మేము అడుగుతున్నాం. బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.ప్రజా గోస బిజెపి భరోసా అందిస్తోంది మరొకసారి బిజెపి తరఫున తప్పకుండా ప్రజా సమస్యలపై అండగా ఉండి పోరాడుతామని బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను.

# 86వ రోజు గడప గడపకు బిజెపి ప్రజా యాత్ర

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.**

**- భవానిపురం కాలని బాధలు ఆ భగవంతుడే తీర్చాలి.**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలు కావస్తున్న భవానిపురం కాలనీలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్ట లేదంటే ఈ కాలనీ పై ఉన్న ప్రేమ స్థానిక ఎమ్మెల్యే తేల్చి చెప్పాలంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ బుధవారం గడప గడపకు బిజెపి ప్రజా యాత్ర చందానగర్ డివిజన్ భవానిపురం లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పనితీరు చూస్తే ఉన్నవారికి ఒక విధంగా లేనివారికి ఒక విధంగా పనులు చేసి పెడుతూ విభజించి పాలించు అనే విధంగా కొన్ని కాలనీలకే ప్రాతినిధ్యం ఇస్తూ మిగతా కాలనీలను పట్టించుకోవడం లేదని తెలిపారు. రేపు రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారం రాగానే దశలవారీగా కాలనీలను బస్తీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్ రెడ్డి నవత రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, చందర్ యాదవ్, రంగయ్య, అనంతరెడ్డి, మల్లేష్ గౌడ్, కృష్ణ దాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి నిరవధిక సమ్మె సెప్టెంబర్ 11 నుండి నిర్వహిస్తున్నట్లు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా , ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ కి,**

**మెదక్ ప్రాజెక్ట్ కార్యాలయం లో సమ్మె నోటీసులు .**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సెప్టెంబర్ 11 నుండి అంగన్వాడి కేంద్రాలు బంద్ చేసి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు గా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నపూర్ణ ,కే.నర్సమ్మ తెలుపుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐసీడీఎస్ పీడీ బ్రహ్మా జీ కి సమ్మె నోటీసు లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగుల కు వేతనాలు పెంచకుండా అధిక పనులు చేయించుకుంటున్నారు వారు ఆవేదన వ్యక్తం చేశారు.డిపార్ట్ మెంట్ కమిషనర్ తో ,మంత్రి సత్యవతి రాథోడ్ తో అంగన్వాడి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లకు అన్యాయం చేశారని అన్నారు.రిటైర్ మెంట్ వయసుని 61 నుండి 65 కి పెంచడం అన్యాయం అన్నారు.అంగన్వాడి ఉద్యోగుల ను పర్మినెంట్ చేయాలని,రిటైర్ మెంట్ బెనిఫిట్ ను టీచర్లకు 5, లక్షలు , హెల్పర్స్ కు ,3 లక్షలు ఇవ్వాలని కోరితే 1,లక్ష మాత్రమే కేటాయించడం సరైన నిర్ణయం కాదన్నారు.కనీస వేతనం రూ,,26,/ వేలు ఇవ్వాలని కోరారు.ఏళ్ల తరబడి పని చేసిన ఇప్పటివరకు మట్టి ఖర్చులు కూడా ఇవ్వక పోవడం అంగన్వాడీ ఉద్యోగులకు అన్యాయం చేయడమే అన్నారు.పీ ఫ్,ఈ ఎస్ ఐ ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వారు కోరారు.ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, బి ఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని , ఐసీడీఎస్ కు సంబంధం లేని పనులను చేయించకుడదని, ఆరోగ్య లక్ష్మి బిల్లులను పెంచాలని, అంగన్వాడి ఉద్యోగుల కు నష్టం చేసే 8,60,14 నంబర్స్ జీఓ లను రద్దు చేయాలని వారు కోరారు.సెప్టెంబర్ 11 నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె లో జిల్లాలోని టీచర్స్, హెల్పర్స్ ,మిని టీచర్స్ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫరీద,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# 2024లోనూ బియ్యపు మధుసూదన్ రెడ్డికి జై కొట్టనున్న శ్రీకాళహస్తి వాసులు

**(వెంపటి విజయ్ కుమార్ - ప్రశ్న న్యూస్)**



బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత ఆత్మీయుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ప్రజాబలంతో టీడీపీ కంచుకోటను కూల్చి వైసీపీ జెండాను పాతిన నాయకుడు, 2019 నుంచి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. ఈ మేరకు దాదాపు లక్ష ఓట్లను సాధించారు. రమారమి 1,09,541 ఓట్లు సాధించారు. టీడీపీ అభ్యర్థి బొజ్జలపై 38,141 వేల ఓట్లతో విజయదుందుభి మోగించారు. 2014లో నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్ రెడ్డి ఓటమి పాలయ్యారు. అయినప్పటికీ మళ్లీ ఎన్నికల వచ్చే నాటి కోసం ఎదురుచూడకుండా, ఓడిపోయిన నాటి నుంచే ప్రజలతో మమేకమయ్యారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తానున్నానని ధైర్యం చెప్పారు. దీంతో 2019లో జరిగిన ఎన్నికల్లో శ్రీకాలహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి వైసీపీ జెండాను పాతారు.

## జగన్ ట్రస్ట్ పేరిట విస్తృత సామాజిక కార్యాక్రమాలు..



బియ్యపు మధుసూదన్ రెడ్డి 15 మే 1971లో ఏపీలోని చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి మండలం, అమ్మపాలెం గ్రామంలో జన్మించారు. బీఏ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు. మధుసూదన్, శ్రీవాణిరెడ్డి దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించిన మధుసూదన్ రెడ్డి, జగన్ చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి నియోజకవర్గంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు.

## టీడీపీ కంచుకోటలో వైసీపీ జెండా ఎగరేసిన బియ్యపు..

శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్తగా ఉంటూ 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేతిలో 7583 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. గత ఎన్నికల్లో జగన్ గాలిలో చాలా టీడీపీ కంచుకోటలు బద్దలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చిత్తూరు జిల్లాలో టీడీపీకి కంచుకోటగా ఉన్న శ్రీకాళహస్తిలో వైసీపీ జెండా ఎగిరింది. కాళహస్తిలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి దాదాపుగా 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 ఎన్నికల్లో కూడా గెలిచి, చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో అనారోగ్యం రీత్యా బొజ్జల పోటీకి దూరమయ్యారు. ఈ నేపథ్యంలోనే శ్రీకాళహస్తిలో బొజ్జల తనయుడు సుధీర్ రెడ్డి టీడీపీ తరుపున బరిలో దిగారు. వైసీపీ తరుపున 2014లో బొజ్జలపై పోటీ చేసి ఓడిపోయిన బియ్యపు మధుసూదన్ రెడ్డి మరోసారి ఎన్నికల బరిలో నిలిచారు. 2019లో వైఎస్ జగన్ సుడిగాలి, టీడీపీపై వ్యతిరేకత తోడవడంతో బియ్యపు తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన బియ్యపు, ప్రభుత్వం తరపున నవరత్నాల కార్యక్రమాలను ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు. ఇప్పటికే దాదాపు నాలుగేళ్ల సమయం పూర్తి కావొచ్చింది. ఈ క్రమంలో మధుసూదన్ నియోజకవర్గం మీద పూర్తి స్థాయి పట్టు సాధించినట్లు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో 2024లో మరోసారి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

## కోడి కత్తి ఘటనలో వైఎస్ జగన్ ను కాపాడుకున్న బియ్యపు..

వైసీపీ అధినేత, వైఎస్ జగన్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో కోడి కత్తి ఘటనలో ఆయన ప్రాణాలకు ముప్పు వాటిల్లింది. కోట్లాది మంది అభిమానించే నాయకుడు జగన్ కు ప్రాణాపాయం ఏర్పడినప్పుడు ఆనాటి నియోజకవర్గ బాధ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎంతో అప్రమత్తతో వ్యవహరించారు. విశాఖపట్నం విమానశ్రయంలో జగన్ మీద హత్యాయత్నం జరిగిన సమయంలో పార్టీ సీనియర్ నాయకుడు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ బియ్యపు మధుసూన్ రెడ్డి కృషితోనే జగన్ కు ప్రాణాపాయం తప్పిందని పార్టీ వర్గాలు ఆయన చొరవను, ధైర్యాన్ని కొనియాడాయి. వైఎస్ జగన్ విమానం కోసం ఆగి ఉన్న నేపథ్యంలో వీఐపీ లాంజ్ లో సెల్ఫీ తీసుకోవడం కోసం వెయిటర్ శ్రీనివాస్ జగన్ సమీపానికి వచ్చాడు. అయితే జగన్ అతడ్ని దగ్గరకు పిలిచి ఫోటోకు పోజిచ్చారు. వాటర్ బాటిల్ పట్టుకుని నిలుచున్న శ్రీనివాస్ వెంటనే వచ్చి ఫోటో అనే సరికి జగన్ ఫోటో ఇచ్చారు. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా వైసీపీ అధ్యక్షుడు మళ్ల విజయప్రసాద్ గతంలోనే వివరించారు. ఈ సమయంలోనే శ్రీకాళహస్తి పార్టీ ఇన్చార్జ్ హెూదాలో బియ్యపు మధుసూదన్ రెడ్డి, విజయవాడకు చెందిన ఓ నేతను పార్టీ అధినేత జగన్ కు పరిచయం చేసేందుకు జగన్ వద్దకు తీసుకెళ్లారు. ఇదే సమయంలో ఒక్కసారిగా జేబులో నుంచి కత్తి తీసి జగన్ పై దాడికి యత్నించాడు శ్రీనివాస్. దీంతో అప్రమత్తమైన బియ్యపు మధుసూదన్ రెడ్డి, జగన్ ను వ్యూహాత్మకంగా పిలిచారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ కుడివైపునకు చూశారు. దీంతో కత్తి జగన్ ఎడమ భుజానికి తాకింది. అయితే మధు పిలవకపోయి ఉంటే మాత్రం ఆరోజు చాలా పెద్ద ప్రమాదం ఏర్పడేది.



## నవరత్నాలతో వైఎస్ జగన్ ఆలయం నిర్మాణం..

వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన కారణం నవరత్నాలు. అయితే వాటిని అమలు చేసే విషయంలోనూ ఆయన ముందే ఉన్నారు.

శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నవరత్నాల నిలయాన్ని నిర్మించారు. పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో జగనన్న నవరత్న పథకాలను కళ్లకు కట్టినట్టు గుడి కట్టించారు. ప్రజల జీవన స్థాయి ప్రమాణాలు పెరిగిన విధానాన్ని తెలియజేసేందుకు 9 పురుష హస్తాలు, 4 మహిళ హస్తాలతో నవరత్న పథకాలను తీర్చిదిద్దారు.

అయితే నిలయం మధ్యలో పేదలకు కేటాయించిన జగనన్న పక్కాగృహాన్ని ప్రత్యేకంగా అద్దాల గోపురంతో నిర్మాణం చేపట్టారు. ఈ అద్దాల మహల్ లో రాగి ఆకుల్లో సీఎం జగన్ బొమ్మను చిత్రీకరించారు. అందులోకి వెళ్లి ఎటు వైపు చూసినా సీఎం వైఎస్ జగన్ ఫొటోలే కనిపించడం విశేషం. ఇందులో నవరత్నాలతో ఏపీ ఎలా అభివృద్ధి చెందుతుందో, ఆ రీతిలో చిత్రాలను రూపొందించారు.

## నవరత్న నిలయంలో అద్దాల మహల్..

శ్రీకాళహస్తి పట్టణ శివారులోని జగనన్న కాలనీ వద్ద నిర్మించిన నవరత్న నిలయంలో అద్దాల మహల్ నియోజకవర్గంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## అద్దాల మహల్‌లో వైఎస్సాఆర్ విగ్రహం..

శ్రీకాళహస్తి పట్టణ శివారులోని జగనన్న కాలనీ వద్ద నిర్మించిన నవరత్న నిలయంలో అద్దాల మహల్‌లో వైఎస్సాఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కాలనీ లేఅవుట్ మధ్యలో మర్రిచెట్టు వద్ద నిర్మించిన రచ్చబండపై వైఎస్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిర్మించిన నవరత్న నిలయం ఎప్పటికీ ప్రజలకు గుర్తుండిపోయేలా తీర్చిదిద్దారు. గత 30 ఏళు ్లగా బొజ్జల కుటుంబం ఎలాంటి అభివృద్ధి చేయలేదని నియోజకవర్గంలో అపవాదు ఉంది.

ఈ క్రమంలోనే వైసీపీ ప్రకటించిన నవరత్నాలను బియ్యపు ప్రజల్లోకి తీసుకువెళ్లారు. గతంలో మంత్రిగా పనిచేసిన సమయంలో బొజ్జలపై వచ్చిన ఆరోపణలు ఆయన కుమారుడిపై వచ్చిన విమర్శలను నియోజకవర్గ ప్రజలు సీరియస్ గా తీసుకున్నారు. కాబట్టే 2019లో ఓడించినట్లు తెలుస్తోంది.

## 2024లో బియ్యపు గెలవడం నల్లేరుపై నడకే..

2019 నాటి నుంచి నేటి వరకు ఎమ్మెల్యే బియ్యపు హయాంలో శ్రీకాళహస్తిలో సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారతలతో నియోజకవర్గం దూసుకెళ్తోంది. మరోవైపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు వైసీపీ కార్యక్రమం విజయవంతమైంది. దీంతో 2024లో మరోసారి శ్రీకాళహస్తిలో బియ్యపు ఎమ్మెల్యేగా గెలవడం నల్లేరుపై నడకగా మారనున్నట్లు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు.

# మరమ్మతులు చేస్తుండగా యువరైతు మృతి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మంజీరా నదిలో యువ రైతు గల్లంతైన సంఘటన కొల్చారం మండలం సంగాయిపేట శివారులోని లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగంపేట గ్రామానికి చెందినమోటారు మరమ్మత్తుల కోసం అదే గ్రామానికి చెందిన మంగలి గోపాల్ (45)ను మోటర్ ను బయటకు తీస్తుండగా కాలు జారి గోపాల్ నదిలో పడిపోయాడు. ఇంతకు బయటకు రాకపోవడంతో గ్రామానికి చెందిన గజ ఈతగాళ్ల సహాయంతో బయటకు తీశారు. పోస్టుమర్టం నిమిత్తం మెదక్ హాస్పిటల్ కు తరలించారు. అతనికి భార్య లక్ష్మి, ఇద్దరు కూతుర్లు సౌజన్య, సంధ్యలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా వనదుర్గమ్మ అమ్మవారి పల్లకిసేవ



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) పాపన్నపేట శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం నందు పౌర్ణమి పురస్కరించుకుని ఆలయ చైర్మన్ శ్రీ .సాతెల్లి బాలా గౌడ్ మరియు ఈవో సారా శ్రీనివాస్ మరియు ధర్మకర్తల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో భజన మండలి భక్తుల సందడితో పాటలు పాడుకుంటు ఊరేగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్తలు మోహన్ రావు, పెంటయ్య, వెంకటేశం, మన్నెమ్మ ,మనోహర్ , శ్రీనివాసరావు, యాద గౌడ్, నాగభూషణం, సాయిలు, సిద్ధిరాములు, బాగా రెడ్డి, చక్రపాణి, రఘు వీర్ మరియు ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, సూర్య శ్రీనివాస్, శ్రీనివాస్ శర్మ సాయిబాబా , రవి విర్ కుమార్, బ్రహ్మచారి, నరేష్ గౌడ్, దీపక్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, విట్టల్ మరియు పూజారులు రావి కోటి శంకర్ శర్మ, రాజశేఖర్ శర్మ, మురళి మనోహర చారి, రామ్ శర్మ, మరియు భక్తులు అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

# తిరగబడదాం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తరిమికొడదాం

**కొత్తగూడెంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం**

**పాల్గొన్న ప్రచార కమిటీ కో**

**- చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, ఊకంటి గోపాల్ రావు**





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) మోసపూరిత వాగ్దానాలతో మభ్య పెడుతున్న బీఆర్ఎస్ పార్టీని ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చని బిజెపి పార్టీలను రాష్ట్రంలో లేకుండా తరిమికొడదామని కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పిలుపునిచ్చారు. భద్రాద్రి జిల్లా రామవరం, ప్రశాంత్ నగర్ ప్రాంతంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యమాన్ని ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్ లను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగా సీతారాములు మాట్లాడుతు సీఎం కేసీఆర్ ప్రజలకు హామీలు ఇవ్వడమే కానీ వాటిని అమలు చేసిన దాఖలాలు ఎక్కడా లేకుండా పోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకు వస్తున్న డిక్లరేషన్లతో రాష్ట్ర ప్రభుత్వంలో భయాందోళన నెలకొందని అన్నారు. గ్రామాల సంక్షేమం కోసం నాడు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాల వల్ల లబ్ధి పొందిన వారు కాంగ్రెస్ పార్టీనీ గెలుపు కోసం కృషి చేస్తామని అంటున్నారంటే అప్పటి కాంగ్రెస్ నాయకులు లాభాపేక్ష లేకుండా ప్రజలకు అందించిన పథకాలే కారణం అన్నారు. నాడు వైఎస్ఆర్ హయ్యంలో ఇందిరమ్మ ఇండ్లు, భూములు, రేషన్ కార్డులు వంటివి ఎలాంటి ఆంక్షలు లేకుండా అందిస్తే నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో ఆంక్షలతో పార్టీలోకి వలస వచ్చిన వారికి, ఎమ్మెల్యే అనుచరులు చెప్పిన వారికే సంక్షేమ పథకాలు అందజేస్తూ, అర్హులైన లబ్ధిదారులను మోసం చేస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. గ్రామాల్లోని ఇతర పార్టీల నాయకులను సంక్షేమాల పేరిట వలవేసి మభ్యపెడుతూ భయాందోళనకు గురి చేస్తూ పార్టీలోకి లాక్కుంటున్నారని తర్వాత వారికి మొండి చేయి ఇవ్వడం తధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ వంటి ధరలను పెంచి సామాన్యుడు నడి విరుస్తుందని కంటితుడుపు చర్యగా 200 గ్యాస్ ధర తగ్గించిన బీజేపీ అదేదో ఘనకార్యం అన్నట్టు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తూ పేదింటి మహిళల కష్టాలు తీరుస్తుందనీ అన్నారు. ఆరోగ్యశ్రీ వంటి బృహత్తర పథకానికి మరోసారి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ఉచిత వైద్యాన్ని అందించనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్ల పేరిట పథకాన్ని పునరుద్ధరిస్తు ఆరు లక్షల రూపాయలతో పాటు భూములు లేని వారికి భూములు సైతం గ్రామాల్లో అందించడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

ముఖ్యంగా తొమ్మిది రకాల రేషన్ సరుకులను కాంగ్రెస్ పార్టీ పేదలకు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో నాలుగువేల రూపాయల పింఛన్ ప్రతి అర్హులైన వారందరికీ అందించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, ఆకునూరి కనకరాజు, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, బోదాసు కనకరాజు, కొల్లి సమ్మయ్య, జిల్లా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# ప్రాణం పోసిన పోలీస్




సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) సమయానికి స్పందించి స్ట్రోక్ గురైన వ్యక్తికి సీపీఆర్ చేసి కాపాడిన పోలీసులను స్థానికులు, ఉన్నతాధికారులు అభినందిస్తున్నారు. సికింద్రాబాద్ బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వద్ద గుండెపోటు వచ్చి కిందపడిన వ్యక్తికి ఉత్తర మండల ట్రాఫిక్ అదనపు కమిషనర్ మధుసూదన్ రెడ్డి వెంటనే స్పందించి సి పి అర్ (హృదయ శ్వాస పునరుజ్జీవనం) చేసి ప్రాణాలు కాపాడారు.. రహదారిపై నడుచుకుంటూ వెళుతూ హఠాత్తుగా గుండెపోటుతో కిందపడిపోయిన వ్యక్తిని వెంటనే మారేడ్ పల్లి పోలీసులు పక్కకు తరలించడంతో పాటు ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా మధుసూదన్ రెడ్డి స్వయంగా సిపిఆర్ చేసి ప్రాణాలు రక్షించారు. దాదాపు పది నిమిషాల పాటు సిపిఆర్ చేసి హృదయ శ్వాసను మెరుగుపరిచి ప్రాథమిక చికిత్స ద్వారా ఆయన ప్రాణాన్ని రక్షించారు. వెను వెంటనే అంబులెన్స్ ద్వారా హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సకాలంలో ఆయన ప్రాణాలను సిపిఆర్ చేసి కాపాడిన ఉత్తర మండల ట్రాఫిక్ అదరపు కమిషనర్ మధుసూదన్ రెడ్డిని, పోలీసులను పలువురు అభినందించారు. ప్రాణాపాయం నుండి బయట పడిన వ్యక్తి శ్రీకాకుళం కు చెందిన గుజ్జల రాము హైదరాబాద్ లో మేస్త్రి పని చేస్తున్నట్లు గుర్తించారు. ప్రాణాపాయం నుండి బయట పడడంతో అతని కుటుంబ సభ్యులు పోలీసులకు, అడిషనల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఓటర్ నమోదు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**ఎస్ వి ఈ ఈ పి యాక్టివిటీస్ క్షేత్రస్థాయిలో**

**పగడ్బందీగా అమలు చేయాలి**

**ఓటర్ నమోదు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వద్దు**

**చదువు ఎలాగైతే ఒక అస్త్రంలాంటిదో ప్రజాస్వామ్యంలో**

**ఓటు కూడా అలాంటిదే**

**యువ ఓటర్స్ లో అవగాహన రావాలి**

**100 శాతం ఓటర్ నమోదు కావాలి**




జగిత్యాల(ప్రశ్న న్యూస్) యువత ఎస్ వి ఈ ఈ పి యాక్టివిటీలో ఎప్పుడైతే పాల్గొంటారో పోలింగ్ పర్సంటేజ్ పెరిగి సమాజానికి కావలసిన మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. బుధవారం రోజున కలెక్టర్ కార్యాలయంలో స్వీప్ యాక్టివిటీలో భాగంగా జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్, ఎన్జీవోస్, లైన్స్ క్లబ్ ,రోటరీ క్లబ్ ,డీఈవో, డీఎంహెచ్ఓ, నోడల్ ఆఫీసర్స్, ప్రకృతి ఎన్జీవోస్ తో ఓటరు నమోదు పై జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో యువ ఓటర్స్ నమోదు కార్యక్రమంలో భాగంగా 24 డిగ్రీ కాలేజీలలో, 72 ఇంటర్మీడియట్ కళాశాలలో యువ ఓటర్స్ నమోదు చేసేందుకు. స్వీప్ కార్యక్రమం పగడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం బాగా అమలు చేయాలంటే ముందుగా యువ ఓటర్స్ లో అవగాహన పెంపొందించాలని ఇప్పటివరకు నమోదైన ఓటర్స్ ఎన్ని, నమోదు కానివి ఎన్ని, డ్రాప్ అవుట్స్ వీటన్నిటిపై దృష్టి సారించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన పోటీలు అమ్మాయిలకు అయితే మెహందీ, కాంపిటీషన్, రంగోలీ, డిబేట్ ఇవన్నీ నిర్వహించాలన్నారు గ్రామాలలో ఉన్న యువత ఎలక్షన్ కార్యక్రమానికి దూరంగా ఉంటున్నారని మున్సిపల్ ఏరియాలలో ఓటింగ్ తక్కువగా ఉంటుందని ప్రతి ఒక్కరిని పోలింగ్ బూత్ కు వచ్చే విధంగా ఓటు వేసే విధంగా మనం చూడాలన్నారు.కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు పనిచేస్తేనే ఎలక్షన్ కు సంబంధించిన ఎలాంటి రిమార్కులు లేకుండా పోలింగ్ పర్సంటేజ్ పెంచడంలో కొత్త ఓటర్స్ నమోదు విషయంలో మనమందరం భాగస్వాములై జిల్లాకు పేరు తెచ్చే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత, నోడల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ సంబంధిత ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజనులకు న్యాయం దక్కేనా ?
# రియల్టర్ల హవా నడిచేనా ?

## అపహాస్యం అవుతున్న 1/70 చట్టం



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ పంచాయతీలోని గిరిజనుల భూమిని కొందరు గిరిజనేతరులు ఆక్రమించుకుని ఏజెన్సీ నిబంధన 1/70 యాక్ట్ కు విరుద్ధంగా వెంచర్ వేశారని గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ భూములపై ఎల్.టి.ఆర్ కేసులు ఉన్నపటికీ మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఏజెన్సీ ఏరియాలో అసలు 1/70 యాక్ట్ నిబంధన అమలు చేయడంలో మండల, జిల్లా పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న గిరిజనుల హక్కులను పరిరక్షించడం కోసం ఏర్పాటు చేసిన చట్టాలను తుంగలో తొక్కి గిరిజనేతరులు రియల్ వ్యాపారం చేస్తున్న జిల్లా యంత్రాంగం స్పందించడం లేదని గిరిజన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ నిబంధనలను అమలు చేయాలని లేని పక్షంలో జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులను నిలదీయాల్సి వస్తుందని అంటున్నారు.

అనుమతి లేని ఈ వెంచర్ భూమిపై ఎల్.టిఆర్ కేసు నమోదైందని, 1/70 చట్టంపై అవగాహన ఎవరైనా భూములు కొనుగోలు చేయరాదని, ఇక్కడ చేపట్టే నిర్మాణాలకు విద్యానగర్ పంచాయతీ నుండి ఎటువంటి ఇంటి నంబర్ కేటాయింపులు జరగవని హెచ్చరిస్తు గ్రామ పంచాయతీ విద్యానగర్ వారు ఈ ప్రాంతంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. భూహక్కు దారులైన గిరిజనులకు న్యాయం జరుగుతుందా ? లేక రాజకీయ పలుకుబడి ఉన్న రియల్టర్ల హవా నడుస్తుందా అన్నది వేచి చూడాలి.

# రాఖీ పండగ ముందర విషాదం...

**- అన్న మృతదేహానికి రాఖీ కట్టిన చెల్లెలు..**

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్టకి చెందిన చౌదరి కనకయ్యకు రాఖీ కట్టేందుకు చెల్లెలు ఇంటికి వచ్చింది. అప్పటిదాకా చెల్లెతో సంతోషంగా గడిపిన కనకయ్య.. ఒక్కసారిగా గుండెపోటుతో చనిపోయా డు.దీంతో ఆయన మృతదేహానికే సోదరి గౌర మ్మ రాఖీ కట్టి తన ప్రేమను చాటింది.ఇద్దరి మధ్య ఉన్న అను రాగాన్ని చూసినవా రంతా కన్నీటి పర్యంతమయ్యారు.

## జగనన్నే మా రక్షణ ప్రోగ్రాంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం** విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో 39వార్డ్ క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ నందు రాఖీ పండుగ సందర్భంగా రాష్ట్రానికి రక్షణ జగనన్నే అని రాఖీ షేప్ లో మానవహారం చేసిన విద్యార్థి నులు.ఈ సందర్భంగా పిల్లలు జగనన్నే మా రక్ష అని నినాదం తో ఆనందం తో కేరింతలు చేశారు. రాష్ట్రముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి చిత్రపటా నికి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి ఉ సంక్షేమం రెండూ రెండు కళ్లుగా భావించి సువర్ణ పరిపాలన× అందిస్తున్న సీఎం జగన్ కి విశాఖ దక్షిణ నియోజకవర్గం మహిళలు తరుపున రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మనరాష్ట్రం ఏర్పడి చాలా సంవత్సరాల గడుస్తున్నా కేవలం విద్య కొరకే 70వేల కోట్ల రూపాయలు వెచ్చించిన ఘనత మన సీఎం జగన్ దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ కొరకు సిఫార్సు లేఖలు ఇవ్వడం ఇదే ప్రధమం అని ప్రైవేట్ స్కూల్స్ మాదిరిగానే ఉన్నతమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో లభించడం గొప్ప పరిణామని కొనియాడారు.

# కొనసాగుతున్న ఎన్నికల కసరత్తు

**- అక్టోబరు 4న తుది జాబితా**

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల కసరత్తు మొదలైంది. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగబోతుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లకు రెడీ అయ్యింది. శాసనసభ ఎన్నికల కోసం అధికారులు కసరత్తు వేగవంతం చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్, అన్ని జిల్లాల ఎస్పీలు, సీపీలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డీజీపీతో ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. పోలింగ్ నిర్వహణ, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ ఏడాది ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వికాస్?రాజ్ తెలిపారు. అధికార యంత్రాంగాన్ని అన్ని విధాలా సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారాయన. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో శిక్షణ పూర్తయిందని.. జిల్లాల్లోనూ సిబ్బందికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు కూడా జరుగుతున్నట్టు తెలుస్తోంది.

# టీ కాంగ్రెస్‌లో బీసీ నినాదం

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం బీసి నినాదం హాట్ టాపిక్ గా మారింది.. జనాభాలో అత్యధిక సామాజిక వర్గం ఉన్న బీసీలకు ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎప్పుడూ కాంట్రవర్సీ కామెంట్స్ చేసే కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తాజాగా మరోసారి ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. మరి ఈ కామెంట్స్ వెనుక ఉన్న కథేంటి? అనేదే ఇప్పుడు పొలిటికల్‌గా ఇంట్రస్ట్ క్రియేట్ చేస్తోంది. మరి ఈ వ్యవహారంపై ఓ లుక్కేసుకుందాం..రాష్ట్ర రాజకీయాలు ప్రభావితం చేస్తూ కీ రోల్ పోషించే నేతలంతా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారే. సీనియర్ కాంగ్రెస్ నేతలు కుందూరు జానా రెడ్డి, నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండు మూడు నియోజకవర్గాలు ప్రభావితం చేస్తారు.

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఇప్పటికే పలువురు ఆశావాహులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీసీల కోసం తాను పోటీ చేయబోయే నల్గొండ సీటును త్యాగం చేస్తానని హాట్ కామెంట్స్ చేశారు. అయితే కోమటి రెడ్డి వ్యాఖ్యల వెనుక పెద్ద ట్విస్ట్ ఉందట.. తాను అలా మాట్లాడటం వెనుక మిగిలిన నాయకులకు చెక్ పెట్టేలా ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.ఈసారి జానా రెడ్డి ఎన్నికలకు దూరంగా ఉండి తన ఇద్దరు కొడుకులను మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నుండి బరిలోకి దింపాలని వ్యూహంతో ఉన్నారు. ఇక ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి పద్మావతి కోదాడ, హుజూర్ నగర్ ల నుండి పోటీ చేస్తామని ఉత్తమ్ పలు సార్లు ప్రకటించారు. ఇక కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన సోదరుడు రాజ్ గోపాల్ రెడ్డికి గతంలో కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇద్దరికి ఎమ్మెల్యే, ఎంపీలుగా అవకాశం వచ్చింది. రాజ్ గోపాల్ రెడ్డి ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. అయితే నల్గొండ, నకిరేకల్, ఆలేరు, భువనగిరిలలో తాను సూచించిన వారికే అవకాశం దక్కనుంది.ఇటీవల భువనగిరిలో బీసీ నాయకులను ప్రోత్సహించడంతో డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. ఇప్పటికే కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఇద్దరూ ఎంపీలుగా ఉన్నారు. వారి పదవులకు రాజీనామా చేసి మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు. అయితే కోమటిరెడ్డి బీసీలకు టికెట్ త్యాగం చేస్తానని చెప్పడం వెనుక అటు జానా రెడ్డి, ఇటు ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు చెక్ పడనుందట. వారిద్దరిలో ఒకరికే టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో సఖ్యతగా ఉంటున్న కోమటిరెడ్డి.. బీసీ నినాదం వ్యూహాత్మంగానే ఎత్తుకున్నారని పార్టీలో టాక్.ఉదయ్ పూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబంలో ఒక్కరికే తప్ప ఇద్దరికి అవకాశం ఉండదనే నిబంధన ఉంది. అయితే ఎప్పటి నుండో పార్టీలో ఉన్న వారికి అది వర్తించదని ఉత్తమ్ చెప్పారు. ఈ విషయమై ఇప్పటికే ఉత్తమ్, రేవంత్ ల మధ్య రగడ జరుగుతోంది. నల్లగొండ అసెంబ్లీ స్థానానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు మరో ఆరుగురు దరఖాస్తు చేసుకున్నారు.

ఇందులో మాజీ జెడ్పిటిసి తండు సైదులు, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి బిసి నినాదం నల్లగొండ కాంగ్రెస్ లో హాట్ హాట్ గా మారింది. కానీ కోమటిరెడ్డి తన సీటును వదులుకుంటే మిగిలిన వారు కూడా వదులు కోవాల్సిన పరిస్థితి ఉంటుంది.మొత్తానికి కోమటిరెడ్డి బీసీలకి టికెట్ త్యాగం చేస్తానని చెప్పడంతో బీసీ నేతలంతా కోమటిరెడ్డిపై అభిమానం చూపిస్తున్నారు. అయితే సొంత పార్టీ నేతలు మాత్రం ఆయన పై గుర్రుగా ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# పాఠశాలలో రక్షాబంధన్



కోయిలకొండ (ప్రశ్న న్యూస్) సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, బాధ్యత యొక్క బంధాన్ని గౌరవించటానికి ప్రపంచ వ్యాప్తంగా హిందువులు జరుపుకునే ఆనందకరమైన పండుగ రక్షాబందన్ అని కోయిలకొండ మండల పరిధి లోని సూరారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రనోపాధ్యాయిరాలు నిర్మలాదేవి అన్నారు. రాఖీ పండగను పురస్కరించుకొని బుదవారం నాడు పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలలోని బాలికలు భాలురకు రాఖీలు కట్టి సంబరాలు చేసుకున్నారు.ఈ సంధర్భంగా నిర్మలాదేవి మాట్లాడుతు రక్షాబందన్ పండగ జరుపు కోవడానికి ఒక ప్రత్యేకత ఉందని, ఈ పండగ లింగ, వర్గ, మత జాతి నేపథ్యాలకతీతంగా ప్రజలను ఒకచోట చేర్చిందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు బి. రాంమోహన్ మాట్లాడుతు రక్షా బంధన్ అనే పదాన్ని సంస్కృతంలో రక్షణ యొక్క ముడి అంటారని, ఈ పండుగకు సంబంధించిన పద్దతులు, ఆచారాలు దేశం లోని వివిద ప్రాంతాలకు అనుగుణంగా జరుపుకుంటారని తెలిపారు. కాని అవన్నీ ఒక దారంతో వేసే ముడితో ముడిపడి ఉంటాయని తెలిపారు.

సోదరి లేదా సోదరితో సమానమైన వ్యక్తి తన సోదరుడి మణికట్టు చుట్టు విస్తృతమైన రంగురంగుల దారాన్ని కట్టి శుభాకాంక్షలు తెలుపుతారని, ఇది అతని రక్షణ కోసం ఆమె చేసే ప్రార్ధనలను సూచిస్తుందని తెలిపారు. బదులుగా, సోదరుడు తన సోదరికి అర్ధవంతమైన బహుమతులను అందజేస్తారని తెలిపారు.ఈ పండగ గురించి మన పురాణ, ఇతిహాసాలలో అత్యంత గొప్పగా వర్ణించారని తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో జగదీష్ రెడ్డి, చంద్ర ప్రకాష్ రెడ్డి, కిషన్, నాగరాజు, సత్యనారాయణ, మంగమ్మతో పాటు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

ప్రజాప్రశ్న



## ఎన్నికల ముందు రైతు రుణ మాఫీ ఓట్లు రాల్చేనా.?

హ్యాట్రిక్ విజయం సాధించాలని ఎత్తులకు పై ఎత్తులతో వ్యూహరచనలు చేస్తున్నారు. ఈ క్రమంలో పక్క ప్రణాళికలతో అన్ని ప్రధాన పార్టీల కంటే వేగంగా దూసుకుపోతున్నారు. దీనిలో భాగంగా 119 నియోజకవర్గాలకు గాను 115 మంది అభ్యర్థులను ప్రకటించి రాజకీయ చతురతను ప్రదర్శిస్తున్నాడు. అయితే దూకుడుగా కేసీఆర్ విడుదల చేసిన అభ్యర్థుల జాబితా ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర సంచలనంగా మారి నాయకుల్లో చెలరేగిన అసంతృప్తి ఎగసి పడుతుంది. ఇక విషయంలోకి వెళ్తే టికెట్ వస్తుందని ఆశించిన చాల మంది ఆశావాహులు ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మారడం జరిగింది. ఇదే సమయంలో మొదటి జాబితాలో ప్రకటించిన అభ్యర్థులలో చాలామందిపై జనాల్లో మాత్రమే కాదు పార్టీలో కూడా తీవ్రమైన వ్యతిరేకత కనబడుతుండడం గమనార్హం. దీంతో వచ్చే ఎన్నికలలో పార్టీని గెలిపించుకోవాలంటే ఇప్పుడు కేసీఆర్ ముందు రెండు లక్ష్యాలు నెలకొన్నాయి. ఒకటి అసంతృప్తులను మెల్లిగా దగ్గరకు చేర్చుకోవడం. రెండవది ప్రకటించిన అభ్యర్థులకు ప్రచారం చేసుకోవడానికి కావలసినంత సమయం ఇవ్వడం. అయితే ఈ రెండిటిలో ఇప్పుడు మొదటి దాని విషయంలో కేసీఆర్ ముప్పుతిప్పలు పడుతు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఇక ఇదే సమయంలో ఇటీవల ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో 51 శాతం మంది కేసీఆర్ పాలనపై వ్యతిరేకత చూపుతున్నట్లు ఫలితాలు రావడంతో పాటు ప్రజల్లో అభ్యర్థుల పట్ల తీవ్ర వ్యతిరేకత బలంగా ఉండడం కేసీఅర్ కు తలపోటుగా మారింది. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పట్ల కేవలం 38 శాతం జనాలే అనుకూలంగా ఉన్నారని, వ్యవసాయ రుణాలను మాఫీ చేసినను రైతులలో బీఆర్ఎస్ పార్టీ పట్ల సానుకూలమైన భావన కనిపించకపోవడంతో బీఅర్ఎస్ పార్టీ నాయకుల్లో తీవ్ర నైరాశ్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అలాగే హడావిడిగా ఎన్నికల ముందు రుణమాఫీ చేయడంతో ఇది ఒక ఎన్నికల్లో లబ్ది పొందే కుట్రనేనని, వాస్తవానికి ఈ రుణమాఫీ ఎప్పుడో జరగాల్సింది. కానీ ఎన్నికల ముందు ఏదో రైతులపై ప్రేమ ఉన్నట్టు బీఆర్ఎస్ చేసిన హడావిడి రుణమాఫీ రైతులలో సానుకూలత తీసుకురాకపోవడం విడ్డూరం. ఇదిలాఉండగా కేసీఅర్ హామీలు ఎన్నికల పథకాల పట్ల ప్రజల్లో నమ్మకం సడలిపోయింది. బీఆర్ఎస్ పార్టీ పట్ల జనాలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్త మవుచున్న ఈ తరుణంలో మరికొద్ది నెలల్లో జరగబోయే ఎన్నికలలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కుర్చీ ఎక్కటం ఎంత వరకు సంభవమని విశ్లేషకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ముంబయి వేదికగా

ప్రతిపక్ష కూటమి సమావేశం

పాటు 26 వేర్వేరు పార్టీలకు చెందిన దాదాపు 80 మంది ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉంది.

### ప్రతిపక్ష కూటమి సమావేశానికి హాజరుకానున్న నేతలు

- శివసేన(ఉద్ధవ్‌ఠాక్రే) – ఉద్ధవ్ ఠాక్రే, ఆదిత్యా ఠాక్రే, సంజయ్ రౌత్
- కాంగ్రెస్ – సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్
- టీఎంసీ – మమతా బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్, అభిషేక్ బెనర్జీ
- డీఎంకే – ఎంకే స్టాలిన్, టీఆర్ బాలు
- ఆప్ – అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా
- జేడీయూ – నితీష్ కుమార్, లాలన్ సింగ్, సంజయ్ కుమార్ సింగ్
- లి ఆర్జేడీ – లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వీ యాదవ్, మనోజ్ ఝా, సంజయ్ యాదవ్
- జేఎంఎం – హేమంత్ సోరెన్, అభిషేక్ ప్రసాద్, సునీల్ కుమార్ శ్రీవాస్తవ
- ఎన్సీపీ – శరద్ పవార్, సుప్రియా సూలే, జయంత్ పాటిల్
- ఎస్పీ – అఖిలేష్ యాదవ్, రాంగోపాల్ యాదవ్, కిరణ్మయి నందా, అబు అజ్మీ
- ఆర్ఎల్డీ – జయంత్ సింగ్ చౌదరి, షాహిద్ సిద్ధిఖీ
- అప్నా దళ్ – కృష్ణ పటేల్, పంకజ్ నిరంజన్
- నేషనల్ కాన్ఫరెన్స్ – ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లా
- పీడీపీ – మెహబూబా ముఫ్తీ, ఇల్తిజా ముఫ్తీ
- సీపీఎం – సీతారాం ఏచూరి, అశోక్ ధావలే
- సీపీఐ – డి రాజా, బినోయ్ విశ్వం, భాలచంద్ర కాంగో
- ఆర్ఎస్పీ – మనోజ్ భట్టాచార్యఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ – జి దేవరాజన్

–ఎండీఎంకే – వైకో ఎంపీ

- వీసీకే – తోల్ తిరుమావళవన్, ఎం దయాళన్, డి రవికుమార్
- కేఎండీకే – ఈశ్వరన్ రామసామి
- సీపీఎం లిబరేషన్ – దీపాంకర్ భట్టాచార్య, వి అరుణ్ కుమార్
- ఎంఎంకే – ఎంహెచ్ జవహిరుల్లా
- ఐయూఎంఎల్ – కాదర్ మొహిదీన్, పికె కున్హాలికుట్టి, సయ్యద్ సాదిక్ అలీ షిహాబ్ తంగల్
- కేరళ కాంగ్రెస్ – జోస్ కె మణి
- కేరళ కాంగ్రెస్ (%జే%) – పిసి థామస్
- పీసంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా – జయంత్ పాటిల్

## మహిళల సంక్షేమంపై మాకు చిత్తశుది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హిందువులుందరికీ కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీజేపీ ప్రభుత్వానికి మహిళల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉందని అందుకే ఎల్పీజీ సిలిండర్ మీద రూ.200 తగ్గించారని చెప్పుకొచ్చారు. అలాగే అదనంగా 75 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలకు గ్యాస్ ధరల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలపై వ్యాట్ తగ్గిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాల ప్రజల గురించి వ్యాట్ తగ్గిస్తే.. సీఎం కేసీఆర్ మాత్రం అస్సలే తగ్గించలేదని గుర్తు చేశారు. ఇది చూస్తుంటేనే బీఆర్ఎస్ వైఖరి ఏంటో అర్థం అవుతుందంటూ చెప్పుకొచ్చారు. అలాగే ఉల్టా చోర్ కొత్వాల్ డాటే అన్నట్లుగా సీఎం తీరు ఉందంటూ ఎద్దేవా చేశారు. సీఎం చేతిలో ఉన్న అన్ని విభాగాల ఛార్జీలు పెంచి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఫైర్ అయ్యారు.ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం చేతుల్లో ఉన్న అన్ని ధరలు బీఆర్ఎస్ నేతలు పెంచేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు. హౌస్ ట్యాక్స్, పెట్రోల్, జీజిల్ ధరలు పెంచారని వివరించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాలా తీసిందని అన్నారు. కుటుంబ పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ సర్కారు కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ప్రజలు ఏమైనా ఫర్వాలేదు కానీ తాము బాగుంటే చాలని కోరుకునే పార్టీ బీఆర్ఎస్ అంటూ విమర్శించారు. తెలంగాణలో తమకు నచ్చిన విధంగా భూములను అమ్మేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు భూములు ఇవ్వకుండా పంచుకున్నారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేదని విధంగా ఆరు నెలల సమయం ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే మద్యం టెండర్లను పిలిచిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు బెల్టు షాపులు 24 గంటల పాటు ఏడాది పొడవునా ఉండేలా బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. మద్యం ఆదాయం లేకపోతే ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో బీఆర్ఎస్ సర్కారు ఉందని విమర్శించారు.

## మత్తు పదార్థాల నివారణపై పకడ్బందీ చర్యలు

### – జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు** మత్తుపదార్థాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మత్తుపదార్థాల నియంత్రణపై సెబ్ అదనపు ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ తో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, విద్యా శాఖ అధికారులను ఆదేశించారు..డిఈఓ వివరణ ఇస్తూ పాఠశాలలోని పిఈటి ల ద్వారా ప్రతి శనివారం విద్యార్థులకు వారికి అవగాహన తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ షాపులలో డ్రగ్ కంటెంట్ ఉన్న మందులను డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ మేరకే అమ్మకాలు జరపాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు.. కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరణ ఇస్తూ డ్రగ్ కంటెంట్ ఉన్న మందుల విక్రయం చేసేటప్పుడు ఒక ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేయడంతో పాటు వెటర్నరీ షాపులను కూడా తనిఖీ చేయడం జరుగుతుందని, గత సమావేశం నుంచి ఇప్పటి వరకు 40కి పైగా మెడికల్ షాపులను తనిఖీ చేయడం జరిగిందని డ్రగ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.. సంబంధిత తనిఖీ నివేదికను మరుసటి సమావేశంలో పొందుపరచాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్సులలో మత్తు పదార్థాల రవాణా తనిఖీల పట్ల డ్రైవర్లకు, కండక్టర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని ఆర్టీసీ ఆర్ఎం జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు తెలిపారు.×కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, డిఎఫ్ఓ పి.శివశంకర్ రెడ్డి, సిఐ గుణశేఖర్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ లక్ష్మిదేవి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టరు ఎల్.భాస్కర్, కర్నూలు రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ పర్వీన్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం రామం, డిఈఓ రంగారెడ్డి, కార్మిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా రోజున టీడీపీ మేనిఫెస్టో

మేనిఫెస్టోలోనూ మహిళాభ్యున్నతికే పెద్ద ఎత్తున పథకాలు పెడతామని తెలిపారు.

### ఆడబిడ్డలకు అండగా ఉంటామన్న చంద్రబాబు

ఆడబిడ్డ పేరతో పెళ్లి కానుక ఇచ్చింది తెలుగుదేశం పార్టీనేనని చంద్రబాబు గుర్తు చేశారు. ఆనాడు ఆడబిడ్డలు కష్టపడకూడదనే దీపం పథకం కింద సిలిండర్లు ఇచ్చామన్నారు. ఆడబిడ్డల భవిష్యత్‌కు మహాశక్తి పథకం తోడ్పుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా స్థిరపరిచేందుకు టీడీపీ అన్ని వేళలా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. మహిళలను శక్తిమంతులుగా తయారు చేయడమే టీడీపీ లక్ష్యం. ఎన్టీఆర్ ఆత్మగౌరవం ఇస్తే నేను ఆత్మవిశ్వాసం ఇచ్చాను. టీడీపీ గెలుస్తుందని సంకల్పం చేసుకుని ప్రయత్నించండి. మీ భవిష్యత్ గారంటీ నాది. భవిష్యత్‌లో టీడీపీ కరెంట్ చార్జీలు పెంచదని స్పష్టం చేశారు.

### అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో హామీల అమలు

టీడీపీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో పిల్లలందరి చదువుకు ఆర్థిక చేస్తాం. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఏటా రూ.15వేలు ఇస్తామని చంద్రబాబు తెలిపారు. మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం ప్రకటించామన్నారు. పేద కుటుంబాలకు ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని అవసరమైతే మరో సిలిండర్ కూడా ఉచితంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పీ–4 పేరుతో ప్రత్యేక కార్యక్రమం తీసుకొస్తాం. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో అన్నీ చేయవచ్చన్నారు. ప్రస్తుత విధానాల వల్ల ధనికుడు మరింత ధనికుడు అవుతున్నాడని పేదవాడు మరింత పేదవానిగా మిగిలిపోతున్నారని అన్నారు. పేదవారికి అండగా ఉండేందుకు అనేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

### టీడీపీ నేతలపై దాడిని ఖండించిన చంద్రబాబు

పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై విచక్షణారహితంగా, మారుణాయుధాలతో జరిగిన దాడిని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. ప్రస్తుతం మాచర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై జిల్లా నేతలను అడిగి సమాచారం తెలుసుకున్నారు. దాడుల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. గ్రామంలో వైసీపీ గూండాలు ఇళ్లపై పడి గంటల తరబడి మారణహోమం సృష్టిస్తుంటే నివారించలేక పోవడం పోలీసుల వైఫల్యం కాదా అని బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెల్లో హింసా రాజకీయాలు చేస్తున్న వైసీపీ నేతలకు పోలీసుల మద్దతే ఈ తరహా ఘటనలకు కారణం అని చంద్రబాబు నాయుడు ఆరోపించారు.

## ప్రపంచవ్యాప్తంగా ఇండియాపై సదభిప్రాయం

వారు ఈ సర్వేలో పాల్గొన్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 46 శాతం మంది భారత్ పై సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మరో 34 శాతం మంది తమకు భారత్‌పై ప్రతికూల అభిప్రాయం ఉన్నట్టు పేర్కొన్నారు.ఇక దేశంలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న ప్రధాని నరేంద్ర మోదీపై 12 దేశాల్లోని ప్రజలలో భిన్నాభిప్రాయాలే వ్యక్తమయ్యాయి. తమకు మోదీ నాయకత్వంపై నమ్మకముందని 37 శాతం మంది పేర్కొనగా, 40 శాతం మంది మాత్రం పెదవి విరిచారు. ఈ సర్వేలో ఇజ్రాయెల్ లో కూడా అత్యధికులు ఇండియా పట్ల సానుకూలంగా స్పందించారు. ఆ దేశంలోని 71 శాతం మంది మన దేశం పట్ల అనుకూలంగా స్పందించారు. ఇక కెన్యా, నైజీరియా, బ్రిటన్ దేశాల్లోని ప్రతి పది మందిలో ఆరుగురికి భారత్‌పై మంచి అభిప్రాయం ఉన్నట్టు ఈ సర్వేలో తేలింది. దక్షిణాఫ్రికా ప్రజలు మాత్రం ఇండియా విషయంలో కాస్తంత విమర్శనాత్మక వైఖరిని ప్రదర్శించారు. ఇండియాపై తమకు సదభిప్రాయం లేదని దాదాపు సగం మంది పేర్కొనడం గమనార్హం. నెదర్‌ల్యాండ్స్, స్పెయిన్ దేశాల్లో కూడా భారత్‌పై కొంత వ్యతిరేకత వ్యక్తమైంది.

మోదీ నాయకత్వంపై కూడా దాదాపు ఇదే తరహా ఫలితాలు కనిపించాయి. జపాన్, కెన్యా, నైజీరియా దేశాల్లో ప్రజలు మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. కెన్యాలో మోదీ అనుకూలురు ఏకంగా 60 శాతం ఉన్నట్టు తేలింది. మరోవైపు, మెక్సికో, బ్రెజిల్ దేశాల్లో సగం మంది మోదీ నాయకత్వంపై పెదవి విరిచారు. అర్జెంటీనా, దక్షిణాఫ్రికా, దక్షిణకొరియా, అమెరికాలో కూడా మోదీ నాయకత్వంపై ఓ మోస్తరు విశ్వాసలేమి వ్యక్తమైనట్టు సర్వే తేల్చింది. మరోవైపు ఐరోపా దేశాల్లో భారత్‌పై వ్యతిరేకత పెరిగినట్టు కూడా సర్వేలో తేలింది. సర్వేలో పాల్గొన్న ఐదు ఐరోపా దేశాల్లోనూ పది పర్సెంటేజీ పాయింట్ల మేర ఇండియాపై సానుకూల అభిప్రాయం తగ్గినట్టు వెల్లడైంది. ఫ్రాన్స్‌లో అత్యల్పంగా 39 శాతం మందే భారత్‌పై సానుకూల అభిప్రాయం కలిగున్నట్టు సర్వేలో తేలిసింది. 2008 నాటి సర్వేలో ఫ్రాన్స్ దేశస్తుల్లో 70 శాతం మంది భారత్‌కు అనుకూలంగా ఉన్నట్టు సర్వే గుర్తు చేసింది. అమెరికా మేధోమథన సంస్థ ప్యూ రీసెర్చ్ సెంటర్ నిర్వహించిన ఈ సర్వేలో మొత్తం 24 దేశాలకు చెందిన 30,861 మంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్, బీజేపీ నేతల చేరికల జోరు

బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత నివురుగప్పిన నిప్పులా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, కాంగ్రెస్ ఉప్పెనలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం అన్నారు. కేసీఆర్, కేటీఆర్ కలల్లో బతుకుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాండ్, ల్యాండ్, లిక్కర్, అవినీతికి అడ్రస్ అంటూ దుయ్యబట్టారు. తెలంగాణలో ఇస్తున్న 6 కేజీల రేషన్‌లో 1 కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల హామీలో భాగమైన దళిత ముఖ్యమంత్రి హామీ నెరవేర్చలేదన్నారు. డబుల్ బెడ్ రూంలు లేవని, కేజీ టూ పీజీ విద్య లేదన్నారు. ముస్లిం, గిరిజనుల రిజర్వేషన్లు పెంచలేదని విమర్శించారు. ఉచిత ఎరువుల హామీకే పరిమితం అయిందన్నారు. నిరుద్యోగ భృతిని గాలికి వదిలేశారని అన్నారు. బీఆర్ఎస్ హామీలలో 90 శాతం అమలు చేయలేదని వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ పథకమైన గృహలక్ష్మీ పథకాన్ని కర్ణాటకలో ప్రారంభించామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇస్తే అమలు చేస్తోందని మరోసారి నిరూపితమైందని హర్షించారు. ఒక ఫ్యామిలిలో ఒకే టికెట్ విషయంలో ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో ఉందన్నారు. ఏఐసీసీ నిబంధనల మేరకే టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా టికెట్ల ప్రకటన చేయాలని ఏఐసీసీని కోరుతున్నానని తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సన్నాహాలు

చిరునామాలో నివసించనట్లు తెలిస్తే ఓటు డిలీట్ అవుతుందని చెప్పారు. డూప్లికేట్ ఓట్ల తొలగింపుపై విధివిధానాలు పాటించాలన్నారు సీఈవో వికాస్‌రాజ్. ఓటర్ల దగ్గర నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేలా ప్రయత్నించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం బాగా తగ్గిందని ఈసారి అలా జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటింగ్ పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తొలిసారి ఓట్లు నమోదు చేసుకునే వారి సంఖ్య ఈసారి భారీగా నమోదైందని చెప్పారు.ఓటర్ల సంఖ్య పెరగడంతో పోలింగ్ కేంద్రాలు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 15 వందల మంది ఓటర్లు మాత్రమే ఉండేలా చూస్తున్నామని చెప్పారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే పరిస్థితి రాకుండా... కసరత్తు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికార యంత్రాంగాన్ని అన్ని విధాలా సన్నద్ధం చేస్తున్నామన్నారు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్రాజ్ తెలిపారు. శాంతి భద్రతల విషయంలోనూ అప్రమత్తంగా ఉంటామన్నారు. మొత్తంగా తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలైపోయింది.

## ఇళ్ల నిర్మాణాల వారాంతపు పురోగతి పై ప్రత్యేక దృష్టి సారించండి

**కర్నూలు :** ఇళ్ల నిర్మాణాలలో వారాంతపు పురోగతి పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల నిర్మాణాల పురోగతి పై హౌసింగ్ అధికారులతో జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆప్షన్–3 ఇళ్ల నిర్మాణాలను కూడా సంబంధిత కాంట్రాక్టర్లచే వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. కౌతాళం మండలంలో ఇళ్ల నిర్మాణాలను పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన వాటికి త్వరితగతిన విద్యుత్ సరఫరా అందజేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు గాను స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా బ్రిక్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ సూచించారు. ఆదోని లేఅవుట్ పరిసరాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం జరుగుతున్నందున పనులలో కొంత మేరకు జాప్యం జరిగింది హౌసింగ్ అధికారులు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు తెలుపగా ప్రత్యామ్నాయంగా వేరొక చోట నుండి లైన్ ఏర్పాటు చేసుకొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆలూరు, చిప్పగిరి మండలాల నందు బేస్మెంట్ లెవెల్ లో ఉన్న నిర్మాణాలను రూఫ్ లెవెల్ కు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓర్వకల్లు లేఅవుట్ నందు పూర్తి అయిన ఇళ్ల నిర్మాణాలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందజేయడంతో పాటు రూఫ్ లెవెల్ స్థాయిలో ఉన్న నిర్మాణాలను పూర్తి చేయడంతో పాటు ఆర్చి నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ ఆదేశించారు.

## తెలంగాణలో టీచర్ల బదిలీలకు లైన్ క్లియర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో టీచర్ల బదిలీలకు తెలంగాణ హైకోర్టు అనుమతించింది. టీచర్ల బదిలీలపై ఇంతకు ముందు ఉన్న మధ్యంతర స్టే ఉత్తర్వులను సవరించింది. ఈ మేరకు హైకోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ఎవరికి అదనపు పాయింట్లు ఇవ్వకూడదని స్పష్టం చేసింది. అయితే బదిలీ ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయ సంఘాల నేతలకు 10 అదనపు పాయింట్లు ఇవ్వడం సరికాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. టీచర్ యూనియన్ల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వకుండా చేయాలని సూచిస్తూ ఉపాధ్యాయుల బదిలీలకు రాష్ట్ర హైకోర్టు అనుమతిచ్చింది. టీచర్ యూనియన్ నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వకూడదని చెప్పిన హైకోర్టు ఉపాధ్యాయ దంపతులకు అదనపు పాయింట్లు కేటాయించడానికి మాత్రం అనుమతి ఇచ్చింది. భార్యాభర్తలు ఒకేచోట కలిసి ఉండాలన్నది నిబంధన ఉద్దేశమని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఉపాధ్యాయుల బదిలీలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని బుధవారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొంది. చిక్కుడు ప్రభాకర్, కృష్ణయ్య పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అదనపు ఏజీ రామచంద్రరావు వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న అనంతరం హైకోర్టు టీచర్ల బదిలీలకు అనుమతి ఇచ్చింది. యూనియన్ నేతలకు 10 అదనపు పాయింట్లు కేటాయించరాదని చెబుతూనే, టీచర్ దంపతులకు అదనపు పాయింట్లు కేటాయించడానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### అందుకే వారికి ప్రత్యేక పాయింట్లు

టీచర్ ను పెళ్లి చేసుకుంటేనే ఉపాధ్యాయులను బదిలీ చేస్తారా అని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. టీచర్ల బదిలీల్లో ఏ ప్రాతిపదికన టీచర్లను వేర్వేరుగా చూస్తున్నారని వివరణ కోరింది. భార్యాభర్తలు ఒకేచోట ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక పాయింట్లు కేటాయించినట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. బదిలీలకు సంబంధించిన నిబంధనలను సవరించి ఆగస్టు 4వ తేదీన అసెంబ్లీ, 5వ తేదీన శాసన మండలిలో ఉంచినట్లు ప్రభుత్వం పేర్కొంది. బదిలీల్లో ఉపాధ్యాయ దంపతులకు ప్రత్యేక పాయింట్లు కేటాయింపు వివాదానికి సంబంధించిన పిటిషన్లపై సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి. వినోద్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. బదిలీల నిబంధనల్లో ఇటీవల మార్పులు చేసి చట్ట సభల ముందు ఉంచినట్లు అదనపు అడ్వకేట్ జనరల్ జె. రామచంద్రారావు మెమో సమర్పించారు. మెమో, కౌంటర్ ఇవాళ ఇచ్చినందున వాదనలకు సమయం ఇవ్వాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కొన్ని రోజుల కిందట కోరారు. జీవో నెంబర్ 5, 9 లకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించింది. ఉపాధ్యాయుల బదిలీలకు ఈ ఏడాది ప్రారంభంలోనే రాష్ట్ర సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ట్రాన్స్‌ఫర్ల మార్గదర్శకాలతో కూడిన జీవో నెంబర్ 5ను జనవరి 25వ తేదీన విడుదల చేసింది. కొన్ని సవరణల తర్వాత ఫిబ్రవరి 7వ తేదీన 9 జీవోను జారీ చేసింది. ఆ తర్వాత షెడ్యూల్ ను విడుదల చేసింది. ఈ మేరకు ఆన్ లైన్ లో దరఖాస్తులను కూడా స్వీకరించింది. దీంతో 79 వేలకు పైగా దరఖాస్తులు కూడా ప్రభుత్వానికి అందాయి. అయితే బదిలీలు ప్రారంభం కావాల్సిన తరుణంలో కొందరు ప్రభుత్వం బదిలీలపై ఇచ్చిన జీవోల చట్టబద్ధతను ప్రశ్నిస్తూ కేసులు వేశారు. దీంతో నెలల తరబడి టీచర్ల ట్రాన్స్‌ఫర్ లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

## 50 వేల మెజారిటీకి తగ్గితే రాజకీయాల నుంచి తప్పుకుంటా

కేటాయింపు ఉంటుందని చెప్పుకొచ్చారు. తాను హుజూర్ నగర్ నుంచి పోటీ చేస్తే తన భార్య కోదాడ నుంచి బరిలో దిగనున్నట్టు వివరించారు. మరోవైపు టికెట్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధిష్ఠానాన్ని ఉత్తమ్ కోరారు.హుజూర్‌నగర్, కోదాడలో 50 వేల కంటే తక్కువ మెజారిటీ వస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ మరోసారి ఉద్ఘాటించారు ఉత్తమ్. పార్టీ పోటీ చేయొద్దంటే చేయనని చెప్పుకొచ్చారు. ఎంపీ ప్రతిపాదన వచ్చినప్పుడు చూద్దామన్నారు. గత 6 నెలల్లో పార్టీ చాలా బలపడిందని తెలిపారు. బీఆర్ఎస్‌ను దీటుగా ఎదుర్కుంటామని.. ఖమ్మం, నల్గొండలో క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పడి 2 నెలలు తిరగక ముందే ఇచ్చిన 5 హామీల్లో నాలుగింటిని అమలు చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు ఉత్తమ్. వచ్చే నెల నుంచి యువనిధి పథకం కూడా అమలు చేయనున్నట్టు చెప్పుకొచ్చారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే ఉద్యోగుల డిమాండ్ మేరకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయనున్నట్టు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వస్తామనే నమ్మకం ఉందంటూ ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. ఇంత దిగజారుడు, దోపిడీ ప్రభుత్వాన్ని తాను 30 ఏళ్లలో ఎప్పుడూ చూడలేదని మండిపడ్డారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత కాంగ్రెస్‌కు చాలావరకు కలిసివస్తుందని ఉత్తమ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మళ్లీ ఢిల్లీకి షర్మిల

ఢిల్లీ చేరుకున్నారు. అయితే గత పర్యటనలకు భిన్నంగా ఈసారి కుటుంబంతో కలిసి ఆమె ఢిల్లీ వెళ్లారు. అలాగే గన్ మెన్లను కూడా తోడు తీసుకెళ్లలేదు. పార్టీ వర్గాలు మాత్రం ఇది ఆమె వ్యక్తిగత టూర్ అని చెప్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీని విలీనం చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్న వైఎస్ షర్మిల ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానంతో జరిపిన చర్చల్లో కాస్త పురోగతి వచ్చినా ఓ అంశంలో మాత్రం డెడ్ లాక్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. వైఎస్సార్టీపీ విలీనం తర్వాత ఏపీకి వెళ్లి పార్టీ బాధ్యతలు చేపట్టాలని కాంగ్రెస్ ఆమెకు ఆఫర్ చేస్తుండగా షర్మిల మాత్రం తెలంగాణలో కొనసాగేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో టీకాంగ్రెస్ నేతలు ఆమె చేరికకు అడ్డుచెబుతున్నారు.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉంది. ఈ తరుణంలో వైఎస్ షర్మిల చేరిక తమకు ఇబ్బందిగా మారుతుందని టీకాంగ్రెస్ నేతలు అధిష్టానానికి చెబుతున్నారు. కానీ షర్మిల మాత్రం తెలంగాణ నుంచే తాను రాజకీయం మొదలుపెట్టాను కాబట్టి ఇక్కడే కొనసాగుతానని అంటున్నారు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం ఈ విషయంపై ఎటూ తేల్చుకోలేక గతంలో చర్చలు వాయిదా వేసింది. ఇప్పుడు మరోసారి కుటుంబంతో కలిసి కాంగ్రెస్ పెద్దల్ని కలిసేందుకు షర్మిల వెళ్లారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ షర్మిల సేవల్ని ఎలా వాడుకోవాలనుకుంటున్న దానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అలాగే వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో ఎప్పుడు విలీనం చేసుకోవాలన్న దానిపైనా స్పష్టత రానుంది. ఆ తర్వాత షర్మిల స్వయంగా దీనిపై ఓ ప్రకటన చేసే అవకాశముందని చెప్తున్నారు. ఇప్పటికిప్పుడు కాంగ్రెస్ లో చేరిపోయినా తెలంగాణ రాజకీయాల్లో నిలదొక్కుకోవడం కష్టం కాబట్టి ఆమెకు ఏపీకి వెళ్లమని అధిష్టానం కోరుతోంది. మరో ఆప్షన్ లేకపోతే మాత్రం కాంగ్రెస్ పెద్దలకు షర్మిల గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసే అవకాశాలూ లేకపోలేదు.

# బుద్ధి మార్చుకోని చైనా

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సరిహద్దుల్లో తరచూ భారత్‌తో కవ్వింపులకు దిగే చైనా మరోసారి కొత్త వివాదానికి తెర లేపిన విషయం తెలిసిందే. ఇటీవల విడుదల చేసిన మ్యాప్‌లో భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్‌చిన్ ప్రాంతాలను కూడా కలుపుకోవడం తాజా ఉద్రిక్తతలకు దారి తీసింది. అయితే ఈ మ్యాప్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన భారత విదేశాంగ శాఖ.. చైనా తీరును తీవ్రంగా తప్పుపట్టింది. అయితే భారత్ స్పందన తర్వాత కూడా చైనా తన వక్రబుద్ధిని మార్చుకోకపోవడం మరింత వివాదాస్పదంగా మారింది. అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్‌చిన్‌లను కలుపుకుని విడుదల చేసిన మ్యాప్‌ను సమర్థించుకుంటూ వ్యాఖ్యలు చేయడం పెద్ద దుమారాన్ని రేపుతోంది.అయితే ఈ క్రమంలోనే భారత్ నుంచి తీవ్ర విమర్శలు, వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. దీనిపై ఇండియన్ మీడియాలో వస్తున్న వార్తలపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి బుధవారం మాట్లాడారు.

ఇందులో చైనా చేసిన పనిని సమర్థించుకోవడం గమనార్హం. 2023 స్టాండర్డ్ మ్యాప్ విడుదల చట్టం ప్రకారం జరిగిందేనని తెలిపారు. ఇది చైనా సార్వభౌమత్వాన్ని ప్రతిబింబించే సాధారణ ప్రక్రియ మాత్రమేనని వెల్లడించారు. ఈ మ్యాప్‌ను, అందులో ఉన్న ప్రాంతాలను సంబంధిత వర్గాలు నిష్పక్షపాతంగా పరిగణిస్తాయని అతిగా అర్థం చేసుకోవని ఆశిస్తున్నట్లు భారత్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. దీంతో చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలతో ఆ దేశం మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడినట్లయింది. అయితే చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ ఇంకా స్పందించలేదు.2023 ఏడాదికి గానూ చైనా ఓ స్టాండర్డ్ మ్యాప్‌ను సోమవారం విడుదల చేసింది.

ఇందులో వివాదాస్పద ప్రాంతాలతో పాటు భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్, అక్సాయ్‌చిన్ లాంటి ప్రాంతాలతో పాటు.. తైవాన్, దక్షిణ చైనా సముద్రాలను కూడా కలుపుకోవడంతో భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా అందులో వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే చైనా విడుదల చేసిన కొత్త మ్యాప్‌ను భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. చైనా చేసిన ఈ చర్య పొరుగు దేశాలతో ఉన్న సరిహద్దుల వివాదాలను మరింత రెచ్చగొట్టడమేనని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఎలాంటి ఆధారాలు లేకుండా మ్యాప్‌ను చైనా ఏకపక్షంగా రూపొందించిందని తీవ్ర స్థాయిలో మండిపడింది. దీనిపై దౌత్యపరమైన మార్గాల్లో చైనాకు గట్టి నిరసన వ్యక్తం చేసినట్లు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందర్ బాగ్చి తెలిపారు. చైనా విడుదల చేసిన ఈ కొత్త మ్యాప్‌పై దేశంలోని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ విధానాల వల్లే సరిహద్దుల్లో చైనా రెచ్చిపోతోందని మండిపడ్డాయి.

# చంద్రముఖిగా కంగనా మెప్పించేనా?






సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా 2005లో విడుదలై సంచలన విజయం సాధించిన చిత్రం 'చంద్రముఖి'. మలయాళ బ్లాక్ బస్టర్ 'మణిచిత్రతాళ్' ఆధారంగా ఈ సినిమాని దర్శకుడు పి.వాసు తలైవాతో రీమేక్ చేశారు. జ్యోతిక టైటిల్ పాత్రలో నటించగా శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నటుడు ప్రభు, అతని సోదరుడు రామ్ కుమార్ గణెళిషన్ సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా మరోసారి రుజువు చేసి కాసుల వర్షం కురిపించింది. తమిళంతో పాటు తెలుగులోనూ బాక్సాఫీస్ వద్ద రజనీ కెరీర్ బెస్ట్ వసూళ్లని రాబట్టి సరికొత్త రికార్డుని సృష్టించింది. ఇందులో రజనీ మేనరిజమ్స్,స్టైల్స్ ఒకెత్తయితే కళ్లతో అద్భుతాభినయాన్ని కనబరిచి భయపెట్టిన జ్యోతిక నటన మరో ఎత్తు. కళ్లతో అభినయించిన జ్యోతిక తలైవానే డామినేట్ చేసి సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది. క్లైమాక్స్‌లో కళ్లతో జ్యోతికి చేసిన అభిన యానికి ఫిదా కాని ప్రేక్షకుడు లేడంటే అది అతిశయోక్తి కాదేమో. ఇన్నేళ్ల విరామం తరువాత 'చంద్రముఖి' సినిమా కు సీక్వెల్‌ని లైకా ప్రొడక్షన్స్ వారు తెరపైకి తీసుకొచ్చారు. అయితే ఇందులో రజనీ లేరు. జ్యోతిక అంతకన్నా లేదు. రాఘవ లారెన్స్, కంగన రౌత్ నటించారు. పి. వాసు డైరెక్ట్ చేశారు. చంద్రముఖి అనగానే అంచనాలు కచ్చితంగా ఉం టాయి. అదే ఈ సినిమాకు బిగ్ డ్యామేజ్ అయ్యేలా కనిపిస్తోం ది. కీలక పాత్రల్లో రజనీ, జ్యోతికలని చూసిన ప్రేక్షకులు ఆ పాత్రల్లో ఇతరులని ఊహించుకోలేరు. ఇప్పుడు 'చంద్రముఖి 2' విషయంలో ఇదే జరుగుతోంది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి 'స్వాగతాంజలి' అంటూ సాగే ఓ లిరికల్ వీడియోని విడుదల చేశారు. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. చంద్రముఖి పాత్రలో కంగన ఏం చేసినా జ్యోతికని మరి పించలేకపోతోంది. ఇదే ఈ సిని మాపై ప్రేక్షకులు విమర్శలు చేసే లా

# రామ్ స్కంధపై భారీ అంచనాలు

## - ప్రమోషన్స్‌పై దృష్టి పెట్టిన మేకర్స్




వినాయక చవితికి నాలుగు రోజుల ముందే రిలీజవుతున్న స్కంద సినిమాపై మాస్ ఆడియెన్స్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. బోయపాటి వైలెన్స్ ఈ సారి ఊహించిన దానికంటే అరివీర భయంకరంగా ఉండబోతుందని గ్లింప్స్, ట్రైలర్‌లు గట్రా ఆల్రెడీ క్లారిటీ ఇచ్చేశాయి. ఇక బీ, సీ సెంటర్లకు వచ్చే ప్రేక్షకుడు ఏమేమి కోరుకుంటాడో అవన్నీ ఈ సినిమాలో పుష్కలంగా ఉండబోతున్నట్లు కూడా చెప్పేశాయి. మరో రెండు వారాల్లో రిలీజ్ కాబోతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఒక్కోటి కొలిక్కి దశకు వచ్చేస్తున్నాయి. ఇక ఈ రెండు వారాల పాటు చిత్రయూనిట్ బ్యాక్ టు బ్యాక్ ప్రమోషన్‌లు జరుపనుందట. పైగా పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ చేస్తుండటంతో అన్నీ భాషల్లో ప్రెస్‌మీట్‌లను నిర్వహించాలని మేకర్స్ గట్టి ఎ÷-లాన్‌లే చేస్తున్నారట. ఇక ఈ సినిమాకు బిజినెస్ కూడా భారీ స్థాయిలోనే జరుగుతుందని తెలుస్తుంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం రామ్ పోతినేని కెరీర్‌లో హైయెస్ట్ బిజినెస్ ఇదేనట. కాగా తాజాగా ఈ సినిమా నాన్-థియేట్రికల్ హక్కులుక ఊహించని రేంజ్‌లో డీల్ కుదిరిందట. ఈ సినిమా అన్ని భాషల హక్కులు కలుపుకుని డిజిటల్, సాటిలైట్ హక్కులను స్టార్ సంస్థ రూ.45 కోట్లకు డీల్‌ను ఫిక్స్ చేసుకుందట. కేవలం నాన్-థియేట్రికల్ హక్కులే ఈ రేంజ్‌లో అమ్ముడయ్యాయంటే మాములు విషయం కాదు. ఈ డీల్‌తో సగం కంటే ఎక్కువ బ్జడెట్ రకవరీ అయినట్లు తెలుస్తుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో రామ్‌కు జోడీగా శ్రీలీల నటించింది. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన అన్ని పాటలు చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇక ఇదే రోజు ఈ సినిమాకు పోటీగా రెండు అరవ సినిమాలు చంద్రముఖి-2, మార్క్ ఆంటోనిలు రిలీజవుతున్నాయి. ఈ రెండు సినిమాలపై ఇప్పటివరకైతే ఏమంత బజ్ లేదు. ఒక వేళ మౌత్ టాక్ పాజిటీవ్‌గా వస్తే మట్టకు కలెక్షన్‌లపై తీవ్ర దెబ్బ పడే అవకాశం ఉంది.

# భైరవద్వీపం రీ రిలీజ్ వాయిదా




నందమూరి అభిమానులకు బిగ్ షాక్ తగిలింది. బుధవారం రీ-రిలీజ్ కావాల్సిన భైరవ ద్వీపం పోస్ట్ పోన్ అయింది. మూడు దశాబ్దాల కిందట వచ్చిన ఈ ఆల్‌టైమ్ క్లాసికల్ సినిమాను ముందుగా బుధవారం పెద్ద ఎత్తున రీ-రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. థియేటర్‌ల లిస్ట్‌ను కూడా ప్రకటించారు. అయితే అడ్వాన్స్ బుకింగ్స్ లేకపోవడం వల్ల నిర్వాహకులు రీ-రిలీజ్‌ను పోస్ట్ పోన్ చేశారు. రెండు నెలల తర్వాత నవంబర్‌లో ఈ సినిమాను రీ-రిలీజ్ చేయబోతున్నారు. దాంతో సినిమా రీ-రిలీజ్‌ల కోసం కాచుకొని ఎదురు చూసిన అభిమానులకు నిర్వాహకులు నిరాశను మిగిల్చారు. సింగీతం శ్రీనివాస్ రావు దర్శకత్వం వహించిన ఈ ఫాంటసీ సినిమా అప్పట్లో సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. ఫాంటసీ సినిమాలకు బెంచ్ మార్క్ సెట్ చేసిన సినిమా ఇది. అలాంటి సినిమాను ఇన్నేళ్ల తర్వాత మళ్లీ 4ఐలో రిలీజ్ చేస్తున్నామంటే నందమూరి అభిమానులతో పాటు ప్రేక్షకులు తెగ ఆనంద పడిపోయారు. కానీ ఇలా పోస్ట్ పోన్ అవడం నిరాశకు గురిచేసింది. ఇక ప్రస్తుతం బాలయ్య భగవంత్ కేసరి సినిమా చేస్తున్నాడు. అనీల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమా దసరా కానుకగా రిలీజ్ కానుంది. శ్రీలీల కీలకపాత్ర పోషిస్తున్న ఈ సినిమాలో బాలయ్యకు జోడీగా కాజల్ నటిస్తుంది.



# సంక్రాంతికి బీడీల గోల

## - మహేశ్, నాగ్‌ల చిత్రాల పోస్టర్లపై చర్చ

### - మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ శరవేగంగా



జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ వేగం చూస్తుంటే, సంక్రాంతికి అనుకున్న తేదీకి మహేష్ బాబు సినిమా విడుదల అవొచ్చు అని అంటున్నారు. అంత వేగంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ తీస్తున్నారని ఒక టాక్ నడుస్తోంది. చాలామంది కాంబినేషన్ నటులు వున్నా, అందరికీ ముందే చెప్పి పెట్టుకొని ఈ సినిమా షూటింగ్ కోసం మూడు హౌస్ సెట్లు వేశారని, ఎవరు దొరికితే ఆ సంబంధిత ఇంట్లో షూటింగ్ చేస్తున్నారని తెలిసింది. కథానాయకుడు అయిన మహేష్ బాబు హౌస్ సెట్, అలాగే ప్రకాష్ రాజ్ ఆఫీస్ సెట్, ఇంకోటి కథానాయిక అయిన శ్రీలీల హౌస్ సెట్ ఇలా మూడు సెట్లు వేశారని, కాంబినేషన్ చూసుకుంటూ చక చకా షూటింగ్ చేసేస్తున్నారని కూడా తెలిసింది. ఇందులో ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ), రావు రమేష్ రోహిణి, మురళి శర్మ జయరాం, రాహుల్ రవీంద్రన్, రవి శంకర్, బ్రహ్మాజీ వెన్నెల కిషోర్ ఇలా చాలామంది క్యారెక్టర్ నటులు వున్నారని తెలిసింది. ఈ సినిమా నుండి టీజర్, ఫస్ట్ లుక్ విడుదలయ్యాయి, అందులో మహేష్ బాబు బీడీ కలుస్తూ, లుంగీ కట్టుకొని వున్న ఫోటోస్ బాగా వైరల్ అయిన సంగతి తెలిసిందే.ఇప్పుడు అలాంటింది అంటే అదే బీడీ, లుంగీ లుక్ లో ఒక సీనియర్ నటుడు నాగార్జున కూడా కనిపించనున్నారు. నిన్న నాగార్జున పుట్టినరోజు సందర్భంగా విడుదలైన 'నా సామి రంగా' టీజర్ లో నాగార్జున బీడీ కలుస్తూ, లుంగీ కట్టిన సన్నివేశం చూసాం. విజయ్ బిన్నీ దీనికి దర్శకుడు కాగా, ఈ సినిమా కూడా సంక్రాంతికి విడుదల అని టీజర్ లో విడుదల తేదీ కూడా ప్రకటించేశారు. ఆంటీ ఈ రెండు బీడీలు, లుంగీ లు కట్టుకున్న కథానాయకుల సినిమాలు సంక్రాంతికి పోటీ పడనున్నాయి అని అర్థం అవుతోంది.ఇదేంటి ఈ సంక్రాంతి పండగకి ఈ బీడీల గోల అని నెటిజన్స్ ఒకటే కామెంట్ చేస్తున్నారు. ఎందుకంటే ఇద్దరూ ఇంచు మించు ఒకటే లుక్ లో కనపడుతున్నారు, అలాగే ఇద్దరూ సంక్రాంతి పండగకు వస్తున్నారు, మరి ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారో చూడాలి. అయితే సంక్రాంతికి ఎటువంటి సినిమా అయినా ఆ నాలుగు రోజులు బాగానే నడుస్తుంది అని, అందుకనే ఇద్దరూ సంక్రాంతికి వస్తున్నారని ఒక టాక్ నడుస్తోంది.

# కాంగ్రెస్‌లో మళ్ళీ లొల్లీ

- కాంగ్రెస్ ను వదలని ఆధిపత్య పోరు
- రేవంత్ వర్సెస్ సీనియర్స్ గా మారిన భీకర పోరు
- పైపైకి ప్రశాంతంగా ఉన్నను లోలోపల సునామీలే
- రేవంత్ కు సీనీయర్ల సహకారం ఎంత వరకు ఉంటుంది.
- పార్టీలో సఖ్యత ఎన్నికల వరకు ఎలా మారనుందు
- ఉత్తమ్ తన పంతం నెగ్గించుకునేనా.



కలహాల కుటుంబం మన కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఆదిపత్య పోరు ఏ స్థాయిలో మండుతుందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పూర్తిగా నిర్వీర్యమై ఒకానొక దశలో అసలు కాంగ్రెస్ పార్టీ ఉందా అనే విధంగా తన ఉనికిని కోల్పోయిన తరుణంలో టీ పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి పదవిని చేపట్టింది మొదలు పార్టీ సీనియర్లకు రేవంత్ రెడ్డికి మద్య భీకర ఆధిపత్య పోరు కొనసాగుతు వస్తుంది. ఒకానొక దశలో రాష్ట్రంలో కాంగ్రెస్ ఉనికి కనుమరుగయ్యే పరిస్థితులు కూడా తారస పడ్డాయి. ఇదే సమయంలో కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో టీకాంగ్రెస్ లో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయి అంత వరకు ఆధిపత్య పోరు, విభేధాలతో కొట్టుమిట్టాడిన పార్టీ నేతలు వాటన్నిటిని పక్కన పెట్టి ఒకే తాటిపైకి రావడం మొదలు పెట్టాడం శుభసూచకం. దీంతో నాయకులు. కార్యకర్తలలో అత్మ స్థైర్యం పెంపొంది కలిసికట్టుగా పార్టీని విజయ తీరాలకు చేర్చుతామని ధీమా వ్యక్తం చేయడంతో రాష్ట్ర కాంగ్రెస్ కు మంచి రోజులు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అయితే రేవంత్ రెడ్డిపై మొదటి నుంచి అసంతృప్తితో ఉన్న పార్టీ సీనియర్లు ఎంతమేర రేవంత్ రెడ్డి నాయకత్వానికి సహకరిస్తారనేది ఆసక్తి కలిగించే అంశంగా మారింది. ఇప్పటి వరకు విభేదాలు లేవని చెబుతున్నాను లోలోపల మాత్రం ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో మరోసారి టీ కాంగ్రెస్ నేతల మద్య విభేదాలు చర్చకు దారి తీస్తున్నాయి. ఎన్నికలకు మరో మూడు నెలలే సమయం ఉండడంతో సీట్ల పంపకలపై దృష్టి పెట్టిన హస్తం పార్టీ నేతలు మొదటి జాబితా కోసం ముమ్మర కసరత్తులు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రెండు సీట్ల విషయంలో రేవంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి మద్య రగడ మొదలైందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. హుజూర్ నగర్ నుంచి ఆయన కోదాడ నుంచి ఆయన బార్య పద్మావతి రెడ్డిని బరిలో దించాలని ఉత్తమ్ ప్రణాళికలు రూపొందించుకొన్న విషయాన్ని ఇప్పటికే ప్రకటించారు. అయితే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికి టికెట్లు కేటాయించడంపై రేవంత్ రెడ్డి అడ్డు పడుతున్నారట. దీంతో రేవంత్ వైఖరిపై ఉత్తమ్ పొగలు కక్కుతున్నాడని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశిస్తున్నాట్లుగా రెండు సీట్లు దక్కకపోతే ఆయన వైఖరి ఎలా ఉండబోతుందనేది కూడా ఆసక్తికల్గించే అంశమే.అసలే గత కొన్నాళ్లుగా ఉత్తమ్ పార్టీ మారతాడనే వార్తలు తరచు వినిపిస్తూనే ఉన్నాయి. దీంతో ఆయన పార్టీ మారిను ఆశ్చర్య పడాల్సి అవసరం లేదని కొందరు చెబుతున్నారు మొత్తానికి ఎన్నికల ముందు మళ్ళీ సీనియర్స్ వర్సస్ రేవంత్ రెడ్డి ఎపిసోడ్ తెరపైకి రావడం ఆ పార్టీని కొంత కలవర పెట్టె అంశంగా మారింది. ఇక ముందు ముందు పరిస్థితులు ఎలా ఉండబోనున్నాయో వేచి చూడాల్సిందే

# రోడ్డు విస్తరణ ఉండగా

# భారీ షెడ్ నిర్మాణం ఎలా.?

- విచ్చలవిడిగా అనుమతులు లేకుండా భారీ షెడ్లు
- ముడుపులు అందితే సరే, లేదంటే కూల్చివేతలే
- కాప్రా సర్కిల్ అధికారులు డ్యూటీ మర్చిపోయారా.?
- జోనల్ కమిషనర్ ఆకనీతి అక్రమాలపై చర్యలు తీసుకోరా.?



**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో విచ్చలవిడిగా అనుమతులు లేకుండా యదేచ్ఛగా షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఎన్ హెచ్ సి చౌరస్తా నుంచి మణిక్ చంద్ చౌరస్తా వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ ఉంది. అయినప్పటికి నియమ నిబంధనలు పాటించకుండా రోడ్డు పక్కన భారీ షెడ్ నిర్మాణం చేపడుతున్నారు. కానీ కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరి స్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్లాపూర్ మాణిక్ చంద్ చౌరస్తా సమీపంలోని శ్రీ విజయ దుర్గ బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా భారీ షెడ్ నిర్మాణం చేపడుతున్నారు.

### రోడ్డు విస్తరణ ఉండగా నిర్మాణం ఎలా.?

పెరుగుతున్న జనాభా వాహనాల రద్దీ దృష్ట్యా ఎన్ఎఫ్సీ చౌరస్తా నుంచి మాణిక్చంద్ చౌరస్తా మీదిగా బోడుప్పల్ వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్నారు. నిబంధన ల ప్రకారం రోడ్డు పక్కన ఎలాంటి నిర్మాణాలు చేపట్టారాదు. అయినప్పటికి భారీ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారు. చిన్నపాటి రేకుల నిర్మాణం ఇల్లు నిర్మిస్తే అలా వాలిపోయే మున్సిపల్ అధికారులు, సిబ్బంది. భారీ షెడ్ నిర్మాణం చేపడితే కనీసం దాని వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదా వాళ్ళకు ఒక న్యాయం, పెద్దవాళ్ళకు అన్యాయమా.? అని ప్రజలు గుసగుస లాడుతున్నారు. సదరు షెడ్ యజమాని మున్సిపల్ సిబ్బందిని కలిసి అమ్యామ్యాలు అప్ప జెప్పడంతో అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరి స్తున్నారన్న ఆరోపణలు గుప్పమ్మంటున్నాయి.

### కాప్రా సర్కిల్ అధికారులు ఫిర్యాదులు పట్టించుకోరా.?

అక్రమ నిర్మాణాల మీద కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించడం మానివేశారని ముందుగానే నిర్మాణదారులు అధికారులతో ములాఖత్ కావడంతో ఎంతమంది ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన స్పందించే పరిస్థితి లేదని స్థానికులు ఆగవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై సాక్షాత్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన స్పందన లేదు అంటే ఇక ఉన్నత అధికారులు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నత అధికారులు కూడా స్పందించకుంటే అక్రమాలపై స్పందించేది ఎవరని ఇలా ఉన్నత అధికారులు మౌనం వల్ల మున్సిపల్ శాఖకు చెడ్డపేరు వస్తుందని ఇప్పటికైన జోనల్ కమిషనర్ జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# భేతి సుభాష్ రెడ్డికి ఉద్యమకారులు

# ఇప్పుడు గుర్తుకొచ్చారా.?

- నియోజకవర్గంలో ఉద్యమకారులకు మీరేం చేశారు
- మీ ఇంట్లోనే కార్పొరేటర్ పదవి మీ ఇంట్లోనే ఎమ్మెల్యే పదవి
- పార్టీ కార్యకర్తగాని జెండా మోసిన నాయకుడికి గాని న్యాయం చేసావా.?
- అధిష్టానం సీటు ఇవ్వలేదని ముసలి కన్నీరు కారుస్తున్నావా.?
- కార్యచరణ ప్రకటిస్తా అని కెసిఆర్ ను హెచ్చరించడం ఎంతవరకు సమంజసం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఉద్యమం నాటి నుండి పార్టీ జెండా మోసిన కార్యకర్తగా పార్టీని బలోపేతం చేసిన నాయకుడిగా పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ముందుకు నడిపించిన నాయకుడిగా గుర్తించి మీకు పార్టీ రెండుసార్లు ఎమ్మెల్యే పదవి మీ ఇంట్లో కార్పొరేటర్ పదవి అధిష్టానం ఇవ్వలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న మీరు జెండా మోసిన ఉద్యమకారుడికి అధిష్టానం నన్ను సంప్రదించకుండానే జెండా మోయని నాయకుడికి ట్రస్టుల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పార్టీకి సేవ చేయని నాయకుడికి పార్టీ టికెట్ ఇచ్చిందని అంటున్నారే 2018 ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి మీ వెంట ఉండి ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇప్పించిన ఘనత అతనిది కాదా.? పార్టీలోకి అతని ఆహ్వానించినప్పుడు అధిష్టానం అతనితో పార్టీ లో న్యాయం కల్పిస్తామని చెప్పి 5 సంవత్సరాల నుండి లక్ష్మారెడ్డికి అధిష్టానం కార్పొరేషన్ చైర్మన్ కానీ ఎమ్మెల్సీ కానీ ఎలాంటి పదవులు ఇయ్యకున్న ఎక్కడ కూడా మీవలే పార్టీ గురించి చేడుగా మాట్లాడకుండా పార్టీ ఆదేశానుసారం తన పాని తాను చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ బిఎల్ఆర్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవలు చేసుకుంటూ ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేసిన బండారి లక్ష్మారెడ్డి అని అధిష్టానం గుర్తించి ఉప్పల్ నియోజకవర్గ టికెట్ కేటాయిస్తే అధిష్టానం నీకు అన్యాయం చేసిందని నన్ను సంప్రదించలేదని చెప్పడం ఎంతవరకు న్యాయమని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఉద్యమకారుడికి ఎప్పుడైనా పార్టీలో ఎలాంటి పదవులు అయిన ఇప్పించారా.? నీతో పాటే జెండా మోసిన అనేక మంది నాయకులకు ఎలాంటి పదవులు లేకున్నా నమ్మిన సిద్ధాంతాలకు పార్టీలోనే ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ బలోపేతానికి పనిచేశారు. కానీ ఎక్కడ కూడా పదవులు మాకు రాలేదని ధర్నాలు రాస్తారోకోలు చెయ్యలేదు కదా,మరి మీరు ఏకంగా ప్రెస్ మీట్ పెట్టి అధిష్టానం నాకు టికెట్ ఇవ్వలేదు నన్ను ఇతర పార్టీ వాళ్లు కలిశారు. పార్టీ కార్యకర్తలు నాయకులు మా ఇంట్లో భార్య పిల్లలతో సహా రోడ్డుపై బైఠాయిద్దామని చెప్పారు కదా ఉద్యమ నాయకులకు అన్యాయం జరిగినప్పుడు ఎప్పుడైనా మీరు అధిష్టానాన్ని ప్రశ్నించారా.? వారి కుటుంబ సభ్యులు ఇలానే ప్రెస్ మీట్ పెట్టి రోడ్డుపై బయట ఇస్తామని ఎక్కడైనా అన్నారా.? 5 సంవత్సరాలు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో ఉన్న ఉద్యమకారులకు పార్టీ నాయకులకు మీరు చేసింది ఏమిటని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. పార్టీ కోసం నా ఆస్తులు అమ్ముకున్నానని చెప్తున్నారే ఏ కార్యకర్త అయినా చనిపోతే హాస్పిటల్లో ఉంటే సొంతంగా 10 రూపాయలు ఇచ్చిన దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా.? కార్యకర్తలు ఆపదలో ఉంటే ఆదుకున్నారా.? కనీసం ప్రెస్ రిపోర్టర్లను అయినా చక్కగా చూశారా.? రిపోర్టర్లు ఎన్నో సమస్యలను అవినీతి అక్రమాలను మీ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం పోయి రాసినందుకు వాళ్లపై కక్ష కట్టలేదా.? ఎప్పుడు మీ వెనుక ఆ నలుగురిని వేసుకొని తిరిగారే తప్ప ఎప్పుడైనా పార్టీ



కార్యకర్తల గురించి ఆలోచన చేశారా.? ఉద్యమకారుల్ని ఎప్పుడైనా తిరుమల తీసుకువెళ్లి దర్శనం చేపించారా.? ప్రతి నెల నేను తిరుమల వెళ్తాను అని చెప్తారే డబ్బున్న వారికే మీరు దర్శనం చేపించారే తప్ప పార్టీ జెండా మోసిన ఒక కార్యకర్తకు గాని ఉద్యమ నాయకులకు గాని ఎప్పుడైనా దర్శనం చేపించారా అని నాయకులు ప్రశ్నిస్తున్నారు. పార్టీ మీకు ఎమ్మెల్యే పదవి ఇచ్చింది కదా ఉద్యమకారులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిచ్చారా.? ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ అవతరణ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారే కనీసం తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం కార్యక్రమం అయిన చేశారా.? పార్టీ జెండా మోసినంత మాత్రాన పదవులు రావని ప్రజలతో కార్యకర్తలతో మమేకమై కష్టసుఖాల్లో పాలుపంచుకొని నేనున్నానని ధైర్యం ప్రతి ఒక్కరికి ఇవ్వాల్సిన బాధ్యత నియోజకవర్గ ఎమ్మెల్యే బాధ్యతని ఎప్పుడైనా అలా ఎవరికైనా భరోసా ఇచ్చారా.? అని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. బండారి లక్ష్మారెడ్డి చేస్తున్న సేవలకు అధిష్టానం గుర్తించి పార్టీ టికెట్ ఇచ్చిందని తాను ఎప్పుడూ ఎక్కడ పార్టీ గురించి అవాక్కులు చావాకులు మాట్లాడలేదని అధిష్టానం ఆదేశానుసారం అతను కార్యక్రమాలు నిర్వహించుకుంటూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు దగ్గరయ్యారని నియోజకవర్గంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకొని తనకు తోచిన సహాయ సహకారాలు అందించారు తప్ప అధిష్టానం మెప్పు కోసమో ఓట్ల కోసమో రాజకీయం చేయలేదని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అలాంటివారిని అధిష్టానం గుర్తించి టికెట్ ఇవ్వడం తప్ప అని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉప్పల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని అధిష్టానానికి ప్రెస్ మీట్ లు పెట్టి కన్నీరు కార్చి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని హెచ్చరిస్తే ప్రయోజనం ఏమీ ఉండదని అధిష్టానం అన్ని ఆలోచించే సరైన నాయకుడికి టికెట్ ఇచ్చిందని కార్యకర్తలు నాయకులు బి ఎల్ ఆర్ విజయం కోసం అందరము కలిసి కార్యక్రమాల్లో పాల్గొని పార్టీని ముందుకు నడపవలసిన బాధ్యత అందరిపై ఉందని ఇలాంటి మాటలను పక్కనపెట్టి పార్టీ ఆదేశానుసారం అందరము నడుచుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం




**సంగారెడ్డి:** కెసిఆర్ కుటుంబ పాలనను తుదముట్టించే పార్టీ బిజెపి మాత్రమేనని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటేనని ప్రజలు గమనించాలని ఈటల రాజేందర్ అన్నారు. సంగారెడ్డి బీజేపీ జిల్లా కార్యాలయంలో ఈటల మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్‌ను నమ్మి ఓటేస్తే.. ప్రజల భూములు గుంజుకుంటున్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని అన్నారు. కేసీఆర్‌ని గజ్వేల్ ప్రజలు గెలిపించవద్దని కోరుతున్నానని అన్నారు. గజ్వేల్ నుంచి నేను పోటీ చేస్తానని గతంలోనే చెప్పా. గజ్వేల్ ప్రజలు ఈసారి కేసీఆర్‌కు ఓటు వేయం అంటున్నారు. గజ్వేల్ నుంచి ఒడిపోతామన్న భయంతో కేసీఆర్ కామారెడ్డికి పారిపోయారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు 30 నుంచి 40 శాతం మందికి టికెట్ రాదని ప్రచారం జరిగింది. కానీ భయపడి ఒకే సారి 115 మంది టికెట్లు ప్రకటించారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో నేరుగా కలెక్టర్లే డబ్బులు డ్రా చేసి దావత్‌లు చేశారు. కేసీఆర్ ఇచ్చే హామీలు బోలెడు కానీ ఒక్కటీ అమలు కాదన్నారు. బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన 19 మందిలో 12 మంది బీఆర్ఎస్ లోకి గుంజుకున్నారు. కుక్కల్లాగా మొరిగే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను పిల్లిల్లా చేశామని ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అంటున్నారు. కాంగ్రెస్ వాళ్లను ఏమనకండి వాళ్లు మనవాళ్లే అని ఇంకో ఎమ్మెల్యే అంటున్నారు. వాళ్లు మన కోవర్టులే. మనమే గెలిపించి మన పార్టీలోకి తీసుకోస్తాం అంటున్నారు. కుటుంబ పాలన వద్దంటే బీజేపీకి ఓటేయండని పిలుపునిచ్చారు.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో